RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:136 MONDAY ,OCTOBER 26 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :136 సోమవారం, అక్టోబర్ 26, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

కోకాపేటలో రికార్డు ధర: ప్రయాణికులకు టీజీఎస్ ఆర్టీసీ శుభవార్త

ఎకరా కనీస ధర రూ.120 కోట్లుగా హెచ్ఎండీఏ ఈ-వేలం నోటిఫికేషన్..!



ఇన్ముల్‌నర్వాలో గజానికి రూ.15 వేలు

హకీంపేటలో గజానికి రూ.2 లక్షలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: కోకాపేటలోని భూములకు ప్రభుత్వం మరోసారి రికార్డు ధరను నిర్ణయించింది. ఎకరా కనీస ధర రూ.120 కోట్లుగా ప్రకటించి ఈ-వేలం వేసేందుకు శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ **మిగతా2లో**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రూ.600లకే వీక్లీ బస్‌పాస్..!




ఏడు రోజుల పాటు అపరిమిత ప్రయాణం

నెలవారీ, రోజువారీ పాస్‌ల వివరాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్‌లోని బస్సుల్లో ప్రతిరోజూ ఎంతోమంది ప్రయాణిస్తుంటారు. కొంతమంది ప్రత్యేక పనుల నిమిత్తం నగరానికి వస్తుంటారు. వీరిని దృష్టిలో పెటుకొని టీజీఎస్ ఆర్టీసీ తీపి కబురు అందించింది. గ్రేటర్ పరిధిలో ప్రయాణించే ప్రజలు, పర్యాటకులు, వ్యాపార **2లో**

తెలంగాణలో తీవ్ర విద్యుత్ కొరత

అయినా సాగుకు 12 గంటల సరఫరా..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: డిస్కంల నివేదిక రాష్ట్రంలో తీవ్రమైన విద్యుత్ కొరత ఏర్పడుతున్నప్పటికీ వ్యవసాయ రంగానికి రోజుకు 12 గంటలకు పైగానే ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు డిస్కంలు స్పష్టం చేశాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించాయి. తెలంగాణవ్యాప్తంగా మొత్తం 30.60 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. 2022 ఖరీఫ్ పంట సాగు సీజన్‌లో వ్యవసాయానికి 2,640.70 కోట్ల యూనిట్ల విద్యుత్ వినియోగించగా, 2026 నాటికి అదే సీజన్‌లో వినియోగం 3,947.20 కోట్ల యూనిట్లకు చేరుకుంది. దీంతో ఈ ఏడాది వ్యవసాయ రంగంలో విద్యుత్ డిమాండ్ అదనంగా **2లో**



స్వరం మారుతున్నది..

గులాబీ దళం పెరుగుతున్నది..!

కేటీఆర్ విజన్ చూసి బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ సీనియర్ నేత భార్గవ్ దేశ్‌పాండే

తెలంగాణ పత్రిక ప్రతినిధి : ప్రజల తరఫున నిలబడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డైనమిక్ నాయకత్వం, స్పష్టమైన వ్యూహాలు ఇతర పార్టీల నేతలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. కేటీఆర్ పనితీరుపై నమ్మకంతో ఆదిలాబాద్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ NSUI అధ్యక్షుడు భార్గవ్ దేశ్‌పాండే ఆదివారం గులాబీ గూటికి చేరారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆయనకు సాదరంగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి **మిగతా2లో**



ఎల్‌నినో ప్రభావంతో ఎండలు 50 డిగ్రీలకు చేరే అవకాశం

గోదావరి నీటిని నిల్వచేస్తున్నాం.. ప్రజలు అసాధారణ పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి : తాగునీటి కష్టాలు తలెత్తకుండా తమ ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎల్‌నినో ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి ముందస్తు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆదివారం దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ పనులను మంత్రి తుమ్మల పరిశీలించారు. కుమ్మరి గూడెం వైపు ఒడ్డు నుంచి దుమ్ముగూడెం అవతల ఒడ్డుకు బోటులో చేరుకున్నారు. ఆనకట్టపైన ఒక మీటర్ ఎత్తున ఏర్పాటు చేస్తున్న ఇసుక బస్తాల పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని **మిగతా2లో**



పట్టభద్రుల పోరు.. ఎర్రసైన్యం దారేటు?

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలపై వామపక్షాల దృష్టి

కీలకంగా మారిన సీపీఐ, సీపీఎం ఓటు బ్యాంక్..

ప్రధాన పార్టీల్లో మొదలైన టెన్షన్.!

తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం: తెలంగాణ రాజకీయం ప్రస్తుతం గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల చుట్టూ తిరుగుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ 'పెద్దల సభ' స్థానాలను కైవసం చేసుకునేందుకు రకరకాల వ్యూహాలకు పదును పెడుతుండగా, **మిగతా2లో**

కృత్రిమ కొరత.. ధరల మంట.!

- గోదాముల్లో నిల్వలు.. బయట కొరత నాటకం
- ఏడాది తర్వాత పరిస్థితిని ఇప్పుడే సాకుగా చూపి దందా
- అప్పుడు వేలంలో కొనక.. ఇప్పుడు నిలువుదోపిడీ
- నిబంధనలకు నీళ్లొదిలిన వ్యాపారులు

సన్నబియ్యంపై సృష్టించిన నల్లబజారు దందా ఏడాది తర్వాత పరిస్థితిని సాకుగా చూపి దోపిడీ 3 నెలల్లోనే 40 శాతానికి పైగా పెరిగిన రేట్లు 90 రూపాయలకు చేరిన కిలో ధర.. చుక్కలు చూస్తున్న సామాన్యుడు

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో బియ్యం వ్యాపారులు, మిల్లు యజమానులు అక్రమ నిల్వలతో కృత్రిమ కొరత సృష్టిస్తూ సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నారు. మిల్లు యజమానులు, పెద్ద ఎత్తున అమ్మే వ్యాపారులు, చిల్లర వ్యాపారులు ఏకమై పూటకో రేటు నిర్ణయిస్తూ దోపిడీకి తెరతీశారు. గత ఏడాది వానాకాలం **మిగతా2లో**

మోదీ పాలనతో ప్రపంచంలో

భారత్‌కు గౌరవం




- కోవిడ్ సంక్షోభాన్ని ఎదుర్కొని ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో నాలుగో స్థానానికి చేర్చాం
- కొడంగల్‌లో పేదల ఇళ్ల కూల్చివేతలు ఆపాలి
- ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాలను సమానంగా అభివృద్ధి చేయాలి
- రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యం

2

మంచిర్యాల జిల్లాలో విషాదం..

నీటి కుంటలో పడి ముగ్గురు మృతి




తెలంగాణ పత్రిక ప్రతినిధి : మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామ సమీపంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బట్టలు ఉతికేందుకు నీటి కుంటలో దిగిన ముగ్గురు వలస వ్యాపారులు ప్రమాదవశాత్తు మృతి చెందారు. వలస వ్యాపారులు గ్రామానికి వచ్చి అక్కడే నివాసం ఉంటున్నట్లు సమాచారం. ఆదివారం బట్టలు ఉతికేందుకు నీటి కుంటలోకి దిగిన వారు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

సామాన్యుల కృషికి వందనం చేయడమే 'మన్ కీ బాత్'..

ఇది ఒక తీర్థయాత్ర లాంటిది

- 12 ఏళ్లు పూర్తి చేసుకున్న 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమం
- ఈ ప్రయాణం ఒక తీర్థయాత్ర లాంటిదని అభివర్ణించిన మోదీ
- సామాన్యుల అసాధారణ కృషిని దేశం ముందుంచే గొప్ప అవకాశమని వెల్లడి
- శ్రోతలు చూపిన ఆత్మీయత, అనురాగం తనకు అమూల్యమైన ఆస్తి అని వ్యాఖ్య
- కుటుంబ సభ్యుడిలా దేశ ప్రజలతో కనెక్ట్ అయ్యే అవకాశం లభించిందన్న ప్రధాని



తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అనుభవాలను పంచుకున్నారు.

2

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్

కోకాపేటలో రికార్డు ధర: ఎకరా కనీస ధర రూ.120 కోట్లుగా హెచ్ఎండీఏ ఈ-వేలం నోటిఫికేషన్..!

కోకాపేటలోని భూములకు ప్రభుత్వం మరోసారి రికార్డు ధరను నిర్ణయించింది. ఎకరా కనీస ధర రూ.120 కోట్లుగా ప్రకటించి ఈ-వేలం వేసేందుకు శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎం డీఏ) పరిధిలోని భూములను మరోసారి ఈ-వేలం వేసేందుకు ప్రభుత్వం శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగా కోకాపేటలో మరోసారి రికార్డు ధరను ప్రకటించింది. ఈ ప్రాంతంలో నియోపొలిస్ లే అవుట్‌లోని సర్వే నంబర్ 239, 240లోని 4.59 ఎకరాలను విక్రయించడానికి మరో సారి ముందుకొచ్చింది. ఇక్కడ ఎకరా కనీస ధరను రూ.120 కోట్లుగా నిర్ణయించింది. గతంలో ఈ భూమిని ఈ-వేలం ద్వారా విక్రయానికి పెట్టినా కేవలం సింగిల్ బిడ్ రావడంతో తిరస్కరించి, మళ్లీ ఈ-వేలానికి వెళ్లింది. అలాగే మూసాపేటలోని 3.15 ఎకరాలను అమ్మకం చేయనుంది. ఇక్కడ ఎకరా కనీస ధర రూ.99 కోట్లుగా నిర్ణయించింది. కోకాపేట్, బాచుపల్లి, రాయదుర్గ్ నౌఖల్సా, కాప్రా, అమీన్‌పూర్‌లో 302 చదరపు గజాల నుంచి 8,591 చదరపు గజాల వరకు మొత్తం 9 ప్రాంతాల్లో భూ విభాగాలను ఈ-వేలం ద్వారా విక్రయి ంచనున్నట్లు ప్రకటించారు. ఇక్కడ కనీస ధర చదరపు గజానికి రూ.1.50 లక్షల నుంచి రూ.30 వేల వరకు ఉన్నట్లు తెలిపారు.

ఇన్ముల్‌నర్వలో గజానికి రూ.15 వేలు

రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం ఇన్ముల్‌నర్వ హెచ్ఎండీఏ లేఅవుట్‌లో అధికారులు కనీస ధర చదరపు గజానికి రూ.15 వేలుగా నిర్ణయించారు. గతంలో ఇక్కడా 50 ప్లాట్లను వేలానికి పెట్టడంతో గరిష్ఠంగా చదరపు గజానికి రూ.20 వేల వరకు డిమాండ్ పలికింది. ఈ లే అవుట్‌లో కనీసం 185 నుంచి 300 చదరపు గజాల చొప్పున 45 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలోని హెచ్ఎండీఏ లే అవుట్‌లో 50 ప్లాట్లను ఈ-వేలం ద్వారా అమ్మకం చేయనున్నారు. ఇక్కడ కనీస ధర చదరపు గజానికి రూ.45 వేలుగా నిర్ణయించారు. ఇందులో 266 చదరపు గజాల నుంచి 499 గజాల వరకు ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి.

హకీంపేటలో గజానికి రూ.2 లక్షలు

షేక్‌పేట్ మండలం హకీంపేటలో 8 ప్లాట్లను సైతం ఈ-వేలానికి పెట్టారు. ఇక్కడ కనీసం 1,084 చదరపు గజాల నుంచి 1,437 చదరపు గజాల వరకు ప్లాట్లు అందు బాటులో ఉన్నాయి. రికార్డు స్థాయిలో కనీస ధర చదరపు గజానికి రూ.2 లక్షల వరకు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. వచ్చే నెల 12వ తేదీ నుంచి 27 వరకు ఆయా భూములు, ప్లాట్లకు ఈ-వేలం ప్రక్రియ చేపట్ట నున్నట్లు హైదరాబాద్ మెట్రోపా లిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ తెలిపింది. వేలంలో పాల్గొ నాలంటే హెచ్ఎం డీఏ వెబ్‌సైట్‌లో రూ.1,180 ఫీజు చెల్లించి తొలుత రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ప్రతీ ప్లాటుకు నిర్ణీత ఈఎండీ చెల్లిస్తే వేలంలో పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తారు. విజేతగా నిలిచిన వారు మొదటి విడతగా విక్రయించిన విలువలో 25 శాతం (ఈఎండీ మినహాయిం చి) ఏడు రోజు ల్లో చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన మొత్తం ఈఎండీతో కలు పుకొని 60 రోజుల్లో చెల్లించి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రే షన్ చేయించుకోవాలి. వివరాలకు 7416835522, 7601 063358 నంబర్లకు కాల్ చేయాలని హెచ్ఎండీఏ పేర్కొంది.

ప్రయాణికులకు టీజీఎస్ ఆర్టీసీ శుభవార్త

హైదరాబాద్‌లోని బస్సుల్లో ప్రతిరోజూ ఎంతోమంది ప్రయాణిస్తుంటారు. కొంతమంది ప్రత్యేక పనుల నిమిత్తం నగరానికి వస్తుంటారు. వీరిని దృష్టిలో పెట్టుకొని టీజీఎస్ ఆర్టీసీ తీపి కబురు అందించింది. గ్రేటర్? పరిధిలో ప్రయాణించే ప్రజలు, పర్యాటకులు, వ్యాపార పనుల నిమిత్తం నగరానికి వచ్చే వారి సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ సరికొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రయాణికులకు ఆర్థిక భారాన్ని తగ్గించడంతోపాటు సులభతరమైన ప్రయాణా న్ని అందించే లక్ష్యంతో రూ.600లకే వీక్లీ బస్?పాస్?ను ప్రారంభించింది. ఈ పాస్ కొనుగోలు చేసిన రోజు నుంచి వరుసగా ఏడు రోజులపాటు చెల్లుబాటు అవుతు ందని అధికారులు తెలిపారు. ఈ కొత్త వీక్లీ పాస్? ద్వారా ప్రయాణికులు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఏసీ బస్సులు సహా అన్ని రకాల సిటీ బస్సుల్లో అపరిమితంగా ప్రయాణించవచ్చు. అయితే పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్ సర్వీసులకు మాత్రం ఈ పాస్ వర్తించదని ఆర్టీసీ స్పష్టం చేసింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రోజువారీ పాస్, నెలవారీ పాస్?లతోపాటు ఈ వీక్లీ పాస్ ప్రయాణికులకు ఎం తో సౌకర్యంగా ఉంటుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

ఏడు రోజుల పాటు అపరిమిత ప్రయాణం

ఈ వీక్లీ పాస్ వల్ల ప్రయాణికులు ఏడు రోజుల వ్యవధిలో చేసే ప్రతి ప్రయాణానికి వేర్వేరుగా టికెట్లు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదు. ఈ వీక్లీ పాసులు నగరంలోని అన్ని సిటీ బస్ పాస్ కౌంటర్లలో అందు బాటులో ఉంటాయని ఆర్టీసీ వెల్లడించింది.

నెలవారీ, రోజువారీ పాస్‌ల వివరాలు

రోజువారీ బస్?పాస్?లకు వేర్వేరు ధరలు అందుబాటులో ఉన్నాయి. సాధారణ, మెట్రో ఎక్స్?ప్రెస్ బస్సులకైతే రూ.100, అదేవిధంగా ఏసీ బస్సులకైతే రూ.160గా ఉంటుంది. ఈ టికెట్‌తో 24 గంటలపాటు నగర పరిధిలో అపరిమితంగా ప్రయాణించవచ్చు. గ్రేటర్ ఏసీ పాస్ అయితే రూ.400గా ఉంటుంది. ఇక నెలవారీ పాస్‌ల విషయానికొస్తే.. ఆర్డినరీ బస్?పాస్ రూ.1,40 0, మెట్రో ఎక్స్?ప్రెస్ రూ.1,600, మెట్రో డీలక్స్? పాస్ రూ.1,800గా నిర్ణయించారు. నగరంలో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల కోసం ప్రతి నెలవారీ బస్?పాస్?లను జారీ చేస్తారు. స్టూడెంట్ సిటీ ఆర్డినరీ పాస్ రూ.200 ఉంటుంది. దీనితో సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చు. వీటితోపాటు స్టూడెంట్ సిటీ సబర్బన్ పాస్, డిస్ట్రిక్ట్ పాస్, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు మరియు అనాథల కోసం వేర్వేరుగా బస్?పాస్?లను ఆర్టీసీ అందిస్తోంది.

కృత్రిమ కొరత.. ధరల మంట..!

గత ఏడాది వానాకాలం పంట కాలం వరకు రాష్ట్రంలో ధాన్యం దిగుబడులు ఏటా రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ప్రభుత్వ ప్రోత్సాహకాలతో గత రెండే ళ్లుగా సన్న రకం వరి సాగు కూడా భారీగా పెరిగింది. ఫలితంగా గత సంవత్సరం చివరి వరకు చిల్లర దుకాణాల్లో సన్న రకం బియ్యం కిలో నలభై ఐదు రూపాయల నుంచి యాభై రూపాయల చొప్పున, మేలు రకాలు అరవై రూపాయల నుంచి అరవై ఐదు రూపాయల వరకు లభించేవి. అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. రానున్న ఆరేడు నెలల తర్వాత కొరత ఏర్పడుతుందంటూ ఇప్పుడే సన్నబియ్యం రేట్లను పూటకో రకంగా పెంచుతున్నా రు. బియ్యం రకం, నాణ్యత, ప్రాంతాన్ని బట్టి కిలో అరవై రూపాయల నుంచి ఎనభై ఐదు రూపాయల వరకు, కొన్ని చోట్ల తొంభై రూపాయల దాకా విక్రయిస్తున్నారు. కేవలం మూడు నెలల వ్యవధిలోనే బియ్యం రేట్లు ముప్పై నుంచి నలభై శాతానికి పైగా పెరగడం గమనార్హం.

గోదాముల్లో నిల్వలు.. బయట కొరత నాటకం

బహిరంగ విపణిలో బియ్యం లేవని వ్యాపారులు చెబు తున్నప్పటికీ, నగరాలు మరియు పట్టణాల్లోని చిల్లర దుకాణాల్లో బస్తాల కొద్దీ బియ్యం అందుబాటులో కనిపిస్తోంది. మిల్లు యజమానులు, పెద్ద వ్యాపారులు లక్షల టన్నుల సన్న బియ్యాన్ని తమ సొంత గోదా ముల్లో అక్రమంగా దాచినట్లు తెలుస్తోంది. గత కొన్నే ళ్లుగా రాష్ట్రంలో వరి సాగు, సేకరణ భారీ స్థాయిలో కొనసాగాయి. రెండు వేల పంతొమ్మిది-ఇరవైలో రాష్ట్రంలో ధాన్యం దిగుబడి డెబ్బై రెండు లక్షల టన్నులు ఉండగా, రెండు వేల ఇరవై ఐదు-ఇరవై ఆరు నాటికి ఈ సంఖ్య నూట నలభై ఎనిమిది పాయి ంట్ మూడు సున్నా లక్షల టన్నులకు చేరుకుంది. సాధారణ నియమాల ప్రకారం అవసరాలకు మించి ధాన్యం ఉత్పత్తి పెరిగినప్పుడు ధరలు తగ్గాలి, కానీ ఇక్కడ వ్యాపారులు అక్రమ నిల్వలతో లాభపడేందుకు చూస్తున్నారు.

ఏడాది తర్వాత పరిస్థితిని ఇప్పుడే సాకుగా చూపి దందా

ప్రస్తుతం విపణిలో అమ్ముతున్న సన్నబియ్యం గత వానాకాలం మరియు అంతకుముందు పంట కాలా నికి చెందినవి. అప్పట్లో రాష్ట్ర అవసరాలకు మించి బి య్యం ఉత్పత్తి అయింది. కాబట్టి వాస్తవానికి ప్రస్తుతం ఎలాంటి కొరత లేదు. వాతావరణ మార్పుల ప్రభావం ఎండాకాలం పంట కాలంపై, ముఖ్యంగా రెండు వేల ఇరవై ఏడు ఏప్రిల్ నుంచి జూన్ మధ్య వచ్చే పంటల మీద ఉండే అవకాశం ఉంది. ఆ సమయంలో దిగుబ డులు తగ్గితే, ఆ తర్వాత బియ్యం మిల్లింగ్‌కు మరో నాలుగు నుంచి ఐదు నెలల సమయం పడుతుంది. అంటే సుమారు ఏడాది తర్వాత తలెత్తే పరిస్థితిని ఆస రాగా చేసుకుని వ్యాపారులు ఇప్పుడే అక్రమ దందాకు పాల్పడుతున్నారు.

అప్పుడు వేలంలో కొనక.. ఇప్పుడు నిలువుదోపిడీ

గతంలో ప్రభుత్వం మిగులు ధాన్యాన్ని విక్రయించడానికి టెండర్లు పిలిచినప్పుడు ఐదు లక్షల టన్నుల సన్నవడ్లను వేలం వేస్తే కనీస ధరకు కూడా కొనడానికి వ్యాపారులు, మిల్లు యజమానులు ముందుకు రాలేదు. కానీ ఇప్పుడు వారే కృత్రిమ కొరతను సృష్టించి బియ్యం ధరలను ఇష్టారాజ్యంగా పెంచడం విస్మయానికి గురిచేస్తోంది. ఈ ధరల పెరుగుదల వల్ల పంట పండించిన రైతుకు ఎలాంటి ప్రయోజనం దక్కకపోగా, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నిబంధనలకు నీళ్లొదిలిన వ్యాపారులు

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటుగా బియ్యం వ్యాపారం చేసే మిల్లు యజమానులు, పెద్ద వ్యాపారులు చట్టబద్ధమైన నిబంధ నలను బొందపెట్టారు. ప్రైవేట్ బియ్యం వ్యాపార కార్యక లాపాల కోసం 'బి' రిజిస్టర్ నిర్వహించాల్సి ఉండగా, సింహభాగం మిల్లు యజమానులు ఈ రికార్డులను నమో దు చేయడం లేదు. అలాగే వ్యాపారులు ఎక్కడి నుంచి బియ్యం తెచ్చారు? నిల్వ ఎంత ఉంది? అమ్మకపు ధర ఎంత? అనే వివరాలను ప్రతిరోజూ దుకాణం ముందు బోర్డుపై రాయాలి. కానీ ఏ ఒక్క దుకాణంలోనూ ఈ నిబంధన అమలు కావడం లేదు. అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిల్వలపై తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

తెలంగాణలో తీవ్ర విద్యుత్ కొరత అయినా సాగుకు 12 గంటల సరఫరా..!

డిస్కంల నివేదిక రాష్ట్రంలో తీవ్రమైన విద్యుత్ కొరత ఏర్పడుతున్నప్పటికీ వ్యవసాయ రంగానికి రోజుకు 12 గంటలకు పైగానే ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు డిస్కంలు స్పష్టం చేశాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించాయి. తెలంగాణవ్యాప్తంగా మొత్తం 30.60 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. 2022 ఖరీఫ్ పంట సాగు సీజన్‌లో వ్యవసాయానికి 2,640.70 కోట్ల యూనిట్ల విద్యుత్ వినియోగించగా, 2026 నాటికి అదే సీజన్‌లో వినియోగం 3,947.20 కోట్ల యూనిట్లకు చేరుకుంది. దీంతో ఈ ఏడాది వ్యవసాయ రంగంలో విద్యుత్ డిమాండ్ అదనంగా 20 శాతం పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఓపెన్ మార్కెట్ లేదా ఎక్స్ఛేంజీలలో విద్యుత్ కొనుగోలు చేద్దామన్నా తగినంత విద్యుత్ అందుబాటులో లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. గత నెల 7వ తేదీ నుంచి ఈ నెల 15వ తేదీ వరకు రాష్ట్రంలో రోజుకు సగటున 3 కోట్ల యూనిట్ల విద్యుత్ కొరత ఏర్పడగా, గత నెల 8వ తేదీన అత్యధికంగా 3.64 కోట్ల యూనిట్ల విద్యుత్ కొరత నమోదు కావడం గమనార్హం. ఈ ఏడాది వర్షాలు సరిగా కురవకపోవడంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి గణనీయంగా పడిపోయింది. గత ఏడాది అక్టోబర్‌లో 138.30 కోట్ల యూనిట్ల జలవిద్యుత్ ఉత్పత్తి కాగా, ఈ ఏడాది అక్టోబర్‌లో అది కేవలం 14.4 కోట్ల యూనిట్లకు పడిపోవడం సంక్షోభ తీవ్రతను తెలియజేస్తోంది. రానున్న రోజుల్లో నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో మరిన్ని సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని, ఈ పరిస్థితులను అధిగమించేందుకు విద్యుత్ పొదుపుతో పాటు పలు జాగ్రత్తలు తీసుకోవాలని డిస్కంలు తమ నివేదికలో సూచించాయి. పగటిపూట సౌర విద్యుత్ అందుబాటులో ఉన్న సమయంలో డిమాండ్ పెరిగితే మార్కెట్‌లో కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని, అయితే రాత్రి మరియు తెల్లవారుజాము సమయాల్లో తీవ్ర కొరత ఏర్పడుతోందని పేర్కొన్నాయి. తక్కువ నీటితో పండే వర్షాధార పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయంలో విద్యుత్ డిమాండ్‌ను తగ్గించవచ్చని తెలిపారు. అలాగే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తక్కువ విద్యుత్ వినియోగించే సాంకేతికతను వాడేలా చూడటం, గృహాలు మరియు అపార్ట్‌మెంట్లలో తక్కువ విద్యుత్ వినియోగించే గృహ ఉపకరణాలను వాడేలా ప్రజల్లో అవగాహన కల్పించడం అవసరమని నివేదికలో స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందుగానే దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు..

స్వరం మారుతున్నది.. గులాబీ దళం పెరుగుతున్నది..!

నమ్మకంతో ఆదిలాబాద్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ NSUI అధ్యక్షుడు భార్గవ్ దేశ్‌పాండే ఆదివారం గులాబీ గూటికి చేరారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆయనకు సాదరంగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనుభవజ్ఞులైన నేతలకు తగిన గౌరవం ఇస్తూ, అందరినీ కలుపుకొని పోయే కేటీఆర్ నాయకత్వ పటిమతో ఆదిలాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ మరింత బలపడనుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు వేముల ప్రశాంతి రెడ్డి, జోగు రామన్న, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొని భార్గవ్ దేశ్‌పాండేకు శుభాకాంక్షలు తెలిపారు.

పట్టభద్రుల పోరు.. ఎర్రసైన్యం దారేటు?

తెలంగాణ రాజకీయం ప్రస్తుతం గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల చుట్టూ తిరుగుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ 'పెద్దల సభ' స్థానాలను కైవసం చేసుకునేందుకు రకరకాల వ్యూహాలకు పదును పెడుతుండగా, అందరి చూపు ఇప్పుడు వామపక్షాల వైపే మళ్లింది. రాష్ట్రంలో బలమైన ఉపాధ్యాయ, నిరుద్యోగ, కార్మిక వర్గాల మద్దతు కలిగిన సీపీఐ, సీపీఎం పార్టీలు ఈ పోరులో ఎలాంటి దారి ఎంచుకోబోతున్నాయనేది రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో అవగాహన కుదుర్చుకుని ముందుకు సాగిన వామపక్షాలు, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల నాటికి అదే బంధాన్ని కొనసాగిస్తాయా లేక సొంతంగా బరిలోకి దిగుతాయా అనేది ప్రధాన ప్రశ్నగా మారింది. పట్టభద్రుల స్థానాల్లో వామపక్షాలకు, ఉపాధ్యాయ సంఘాలకు సాంప్రదాయకంగా ఉండే బలమైన ఓటుబ్యాంకు ఇతర ప్రధాన పార్టీల గెలుపోటములను శాసించే స్థాయిలో ఉంటుంది. దాంతో ఎర్రజెండా ఏ వైపు మొగ్గు చూపినా ఫలితాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. కాంగ్రెస్, వామపక్షాల మధ్య గత కొంతకాలంగా సత్సంబంధాలు కొనసాగుతున్నప్పటికీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల విషయానికి వస్తే కాంగ్రెస్ తన సొంత అభ్యర్థులను నిలబెట్టే యోచనలో ఉంది. దీంతో సీట్ల సర్దుబాటుపై సస్పెన్స్ నెలకొంది. సీపీఐ, సీపీఎం కలిసి ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపుతాయా లేక కాంగ్రెస్ మద్దతును కోరతాయా అనే దానిపై ఎడతెగని చర్చలు సాగుతున్నాయి. మరోవైపు, నిరుద్యోగ సమస్యలు, ఉద్యోగుల డిమాండ్లు, విద్యా రంగంలోని సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న వామపక్షాలు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమకున్న క్షేత్రస్థాయి బలాన్ని చాటుకోవాలని భావిస్తున్నాయి. ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. మొత్తానికి ఈ పెద్దల పోరులో ఎర్రజెండా తన మార్క్‌ను ఎలా చూపుతుంది, కాంగ్రెస్‌తో పొత్తుతో ముందడుగు వేస్తుందా లేక ఒంటరిగానే సత్తా చాటుతుందా అనేది రానున్న రోజుల్లో తేలనుంది.

మోదీ పాలనతో ప్రపంచంలో భారత్‌కు గౌరవం

-త్వరలో ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజా సమస్యలపై పోరాటం
-కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు
-గోకఫసాల్వాడ్‌లో 'మన్ కీ బాత్' వీక్షించిన ఎంపీ డి.కె. అరుణ

కొడంగల్/దౌల్తాబాద్ (అక్టోబర్ 25) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోందని బీజేపీ నేత డి.కె. అరుణ అన్నారు. ఆదివారం కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం గోకఫసాల్వాడ్ గ్రామంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ 139వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో తయారవుతున్న విశిష్ట ఉత్పత్తులు, కళలు, సంప్రదాయాలు, సంస్కృతిని 'మన్ కీ బాత్' ద్వారా దేశ ప్రజలకు పరిచయం చేస్తూ ప్రధాని మోదీ స్ఫూర్తినిస్తున్నారని తెలిపారు. కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో నాలుగో స్థానానికి తీసుకెళ్లిన ఘనత మోదీ నాయకత్వానికే దక్కుతుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఆపరేషన్ సింధూర్ ద్వారా దేశ భద్రత విషయంలో భారత్ తన సత్తాను ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. మోదీ పాలనను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలకు పాల్పడుతోందని అరుణ విమర్శించారు. విదేశీ వేదికలపై భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ నాయకత్వానికి అలవాటుగా మారిందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ గతంలో పలుమార్లు జరిగినప్పటికీ, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ దానిపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణలో ఓటు చోరీ జరిగిందనే ఆరోపణలపై కాంగ్రెస్ నాయకత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఢిల్లీలో రాజకీయ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. కొడంగల్ నియోజకవర్గంలో రోడ్ల విస్తరణ పేరుతో పేదల ఇళ్లను కూల్చివేయడం బాధాకరమన్నారు. బాధితులకు తగిన నష్టపరిహారం అందించిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. రోడ్ల నిర్మాణంతో పాటు తాగునీరు, విద్య, వైద్యం, డ్రైనేజీ తదితర అన్ని మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాలను సమానంగా అభివృద్ధి చేయాలని, అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా నిధులు కేటాయిస్తోందని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు మరింత మెరుగుపడాలంటే బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. త్వరలో కొడంగల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని స్వయంగా సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం పోరాటం చేస్తానని డి.కె. అరుణ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సామాన్యుల కృషికి వందనం చేయడమే 'మన్ కీ బాత్'.. ఇది ఒక తీర్థయాత్ర లాంటిది

తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అనుభవాలను పంచుకున్నారు. ఈ ప్రయాణం తనకు ఒక 'తీర్థయాత్ర' లాంటిదని, దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో సామాన్యులు చేస్తున్న అసాధారణమైన కృషిని గౌరవించుకునే మార్గమని ఆయన అభివర్ణించారు. నేడు ప్రసారమైన 139వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో మాట్లాడుతూ, ఈ ప్రయాణంలో తనకు తోడుగా నిలిచి, స్ఫూర్తినిచ్చిన శ్రోతలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "పన్నెండేళ్ల క్రితం, విజయదశమి పర్వదినాన మనం 'మన్ కీ బాత్' ప్రారంభించాం. అప్పటి నుంచి మన ప్రయాణం నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ ప్రయాణంలో మీరంతా సహ ప్రయాణికులుగా, స్ఫూర్తిదాతలుగా ఉన్నారు. శతాబ్దాలుగా మన దేశంలో తీర్థయాత్రల సంప్రదాయం ఉంది. దేశ ప్రజల కృషిని దగ్గర నుంచి అర్థం చేసుకోవడానికి, వారి సేవలకు వందనం చేయడానికి 'మన్ కీ బాత్' నాకు ఒక తీర్థయాత్ర కన్నా తక్కువేమీ కాదు. సమాజం కోసం, దేశం కోసం జీవించే వ్యక్తులు స్వయంగా పుణ్యక్షేత్రాల వంటివారు " అని ప్రధాని పేర్కొన్నారు. దేశంలోని సామాన్య ప్రజల కృషినీ, ధైర్యాన్ని, అంకితభావాన్ని, సేవా స్ఫూర్తిని చాటి చెప్పేందుకు 'మన్ కీ బాత్' ఒక అద్భుతమైన అవకాశమని ప్రధాని వివరించారు. ఈ 12 ఏళ్లలో, సమాజం దృష్టికి రాని ఎందరో మహానుభావుల అసాధారణమైన పనులను ఈ కార్యక్రమం ద్వారా దేశం ముందుంచామని గుర్తుచేశారు. "ఈ కార్యక్రమం ద్వారా నేను ఒకరకంగా మన దేశ ప్రజల శక్తికి నివాళు లు అర్పిస్తున్నాను. దేశంలోని ప్రతి కుటుంబంతోనూ అనుబంధం పెంచుకునే అవకాశం నాకు లభించింది" అని తెలిపారు. చాలా మంది ప్రజలు తనకు సందేశాలు పంపుతూ.. 'మన్ కీ బాత్' వింటున్నప్పుడు, తమ మధ్యలో ఒక కుటుంబ సభ్యుడిగా కూర్చుని మాట్లాడుతున్నట్లు అనిపిస్తుందని చెబుతుంటారని మోదీ ఆనందం వ్యక్తం చేశారు. "శ్రోతలైన మీ అందరి ఆత్మీయత, అనురాగం నాకు నిజంగా అమూల్యమైన ఆస్తి" అని ప్రధాని భావోద్వేగంగా అన్నారు. తొలి 'మన్ కీ బాత్' కార్యక్రమం 2014 అక్టోబర్ 3న విజయదశమి రోజున ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్‌లలో ప్రసారమైన విషయం తెలిసిందే.

ఎల్‌నినో ప్రభావంతో ఎండలు 50 డిగ్రీలకు చేరే అవకాశం

దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ పనులను మంత్రి తుమ్మల పరిశీలించారు. కుమ్మరి గూడెం వైపు ఒడ్డు నుంచి దుమ్ముగూడెం అవతల ఒడ్డుకు బోటులో చేరుకున్నారు. ఆనకట్టపైన ఒక మీటర్ ఎత్తున ఏర్పాటు చేస్తున్న ఇసుక బస్తాల పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. సూపర్ ఎల్‌నినో ప్రపంచానికి విపత్తులా మారిందని వెల్లడించారు.

గోదావరి నీటిని నిల్వచేస్తున్నాం..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి గండం లేకుండా గోదావరి నీటిని నిల్వచేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. దుమ్ముగూడెం ఆనకట్టపై మీటర్ ఎత్తున నీరు నిలిచేలా ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఒక టీఎంసీ నీళ్లు నిల్వ చేసేలా పనులు సాగుతున్నాయని అన్నారు. ఎగువ నుంచి వరద ఉధృతి ఉన్నా ఇసుక బస్తాలు దెబ్బ తినకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా దుమ్ముగూడెం వద్ద నీటి నిల్వ కోసం చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డికి తెలిపామని అన్నారు. తక్షణమే ఆయా పనులు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.ప్రజలు అసాధారణ పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలి.. ఎల్‌నినో ప్రభావంతో 0.5 డిగ్రీలు పెరిగితేనే ఎండలు భగ్గుమంటున్నాయని మంత్రి తుమ్మల చెప్పారు. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రత 3 నుంచి 4 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని ప్రపంచ వాతావరణ సంస్థ అంచనా వేసిందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఎండలు 50 డిగ్రీలు చేరే అవకాశం ఉందని చెప్పారు. ప్రజలు అసాధారణ పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంపై సమీక్షా సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్రవెంకట రమణారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :
(తెలంగాణ పత్రిక) అక్టోబర్,25

రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఓటరు నమోదు కార్యక్రమంపై మొగుళ్ళపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి , ఒడిసి ఎంఎస్ రాష్ట్ర మాజీ చైర్మన్,ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి రామ స్వామి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రాడ్యు



యేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం పురోగతిపై నాయకులతో సమీక్షించి, అర్హులైన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్తూ గ్రామాల్లోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని కోరారు. గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల భాగస్వా మ్యం పెరిగేలా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మొగుళ్ల పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మాదిగ చర్మకారుల సంఘం జేఏసీ పోరాట ఫలితంగా మంజూరైన రెండు మెగా లెదర్ పార్కులు

-నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి వేగవంతం చేయాలి:
-ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు జేఏసీ వినతి

కొత్తగూడెం, అక్టోబర్ 25:(తెలంగాణ పత్రిక)

తెలంగాణ మాదిగ చర్మకారుల సంఘాల జేఏసీ చేపట్టిన పోరాట ఫలితంగా రాష్ట్రానికి రెండు మెగా లెదర్ పార్కులు మంజూరయ్యాయని జేఏసీ చైర్మన్ కూసపాటి శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ జిల్లా రుక్మాపూర్, జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో మంజూరైన ఈ పార్కుల నిర్మాణ పనులను ఈ వెంట నే ప్రారంభించి, వేగవంతం చేయాలని కోరుతూ హైదరాబాద్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లను కలిసి వినతిపత్రం సమర్పించా రు. 2023 నవంబర్ 16న హైదరాబాద్‌లోని గాంధీ భవన్ మెట్లపై చర్మకారుల సమస్యల పరిష్కారం



కోసం బూట్ పాలిష్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం పలు జిల్లాల్లోనూ కార్యక్రమాలు నిర్వహించి చర్మకారుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొ న్నారు. 2024 జనవరి 13న ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి తెలంగాణకు రెండు మెగా లెదర్ పార్కులు మంజూరు చేయాలని కోరినట్లు గుర్తుచే శారు. 2026 సెప్టెంబర్ 9న ఈ పార్కులకు అనుమ తులు లభించినట్లు వెల్లడించారు. చర్మకారులకు ఉపా ధి అవకాశాలు కల్పించాలి మెగా లెదర్ పార్కుల నిర్మాణంతో సంప్రదాయ చర్మకార వృత్తిపై ఆధారపడిన కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పెరుగుతా యని, చర్మ పరిశ్రమల అభివృద్ధికి దోహదపడుతు ందని జేఏసీ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. పార్కుల నిర్మాణంలో జాప్యం లేకుండా సంబంధిత శాఖల ద్వారా చర్యలు తీసుకోవాలని, చర్మకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని మం త్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సం ఘాల అధ్యక్ష, కార్యదర్శులు మోతే స్వామి, రాశార్ల దశరదం, బొజ్జ సైదులు, గణేష్ మోచి, వనపర్తి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

వెల్జాల్ శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో సుదర్శన నరసింహ ధనవంత్రి యజ్ఞం లో పాల్గొన్న శాసనసభ్యులు కా సి రెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్తలు గుడా నరసింహయ్య శాస్త్రి గూడ శ్రీనివాసమూర్తి నిర్వహించిన సుదర్శన నరసింహ ధనవంత్రి యజ్ఞం కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీ కసి రెడ్డి నారాయణరెడ్డి పాల్గొనీ వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేశాము.. త్వరలో టెండర్ పక్రియ పూర్తి చేయించి పనులు ప్రారంభిస్తామని . అన్నారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి, పి . పి.సి.సి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, డిసిసి ఉప అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి.వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిఎల్



శ్రీనివాస యాదవ్, నాయకులు, ఏ అంజయ్య గౌడ్, ఎం అంబాజీ, పి అశోక్ బాబు, డి తిరుపతిరెడ్డి, బి. నరసింహులు, అజీజ్, మేరీగే గోపాల్, ఏ నరేందర్ గౌడ్, టి. కృష్ణయ్య గౌడ్, చిల్కం అంజేనేయులు, ఆరిఫ్, వద్దే రాజు, పులిజాల విష్ణు, ఈ.రాఘవెందర్ గౌడ్, సంజీవ, తదితరులు పాల్గొన్నారు..

సిరికొండలో ఆచార్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

-గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యం: డా. విద్యాసాగర్

సూర్యాపేట । తెలంగాణ పత్రిక । అక్టోబర్ 25 । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్

సూర్యాపేట జిల్లా మోతే మండలం సిరికొండ గ్రామంలో ఆచార్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఫౌండేషన్ ప్రత్యేక చొరవ తీసుకుంది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ డా. విద్యాసాగర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే ఆచార్య ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. శిబిరంలో గుర్తించిన ఆరోగ్య సమస్యలకు సంబంధించి గ్రామ ప్రజలకు హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రిలో ఉచిత వైద్య



పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డా. అఫ్రిన్ మీర్జా, డా. శంకర్ నాయక్, నేత్ర వైద్య నిపుణురాలు తేజశ్రీతో పాటు స్థానిక గ్రామ పెద్దలు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు. అలాగే సూర్యాపేట జిల్లా కన్వీనర్ దామెడీ గోపాల్ రెడ్డి, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర సీనియర్ నాయకుడు షకీల్ మీర్జా, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కట్టుకోజు నాగేంద్రాచారి,



జిల్లా ప్రవాసీ కన్వీనర్ జనార్ధన్, కార్యదర్శి బానోతు శ్రీనివాస్ నాయక్, మండల సీనియర్ నాయకుడు మాదాసు సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు నాగం వెంకటేశ్వర్లు, పొడిస వెంకన్న, రాంచందర్, బోడబట్ల కృష్ణమూర్తి, నందిగామ కృష్ణారెడ్డి, వెంక టేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో ఉపయో గపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల ప్రచారం విద్యా చైతన్యమే లక్ష్యం స్మరణ కార్యక్రమంలో వక్తలు

-విద్యాభివృద్ధితోనే ఆత్మగౌరవం సామాజిక పురోగతి సాధ్యం - డాక్టర్ వేణుగోపాల్

జగిత్యాల, అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ డిక్కీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం యువతలో విద్యా చైతన్యం పెంపొంది ంచడం సమానత్వం --సామాజిక న్యాయం పట్ల అవగాహన కల్పించడం లక్ష్యంగా ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వేణుగోపాల్ మాట్లాడు

తూ ఉన్నత విద్య తోనే ఆత్మగౌరవం సామాజిక పురోగతి సాధ్యమవుతా యని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సిద్ధాం తాలను ఆచరణలో పెట్టాలని యువతకు పిలుపుని చ్చారు. సమానత్వం స్వేచ్ఛ సామాజిక న్యాయం కోస ం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నా రు. అంబేద్కర్ భావజాలాన్ని భావితరాలకు అంది స్తూ విద్య సామాజిక చైతన్యం ఐక్యతను పెంపొం దించడమే ఈ స్మరణ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగి త్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ మున్నా భాయ్ జిల్లా హరి అశోక్ చిత్తారి ప్రభాకర్ దుమాల గంగాధర్ అనంతుల కాంతరావ్ రుద్ర మనోహర్ సంకె మహేశ్ కండ్ల లక్ష్మణ్ అశోక్ గిద్దె శంకరయ్య బొల్లం ప్రభాకర్ పాలోజి సత్యం మ్యాదరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



సూర్యాపేట । అక్టోబర్ 25 । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళానాయక్

సూర్యాపేట పట్టణంలోని జె. గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన బీబిగూడెం 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుడు గండికోట లింగస్వామి కుటుంబానికి చెందిన చిన్నారుల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గండికోట లక్ష్మయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ధరావత్ లాలు, మాజీ వార్డు సభ్యుడు బొల్లం సైదులు, వేములపల్లి విష్ణుకుమార్, బొల్లం బాలకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బైరు నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపర్తి నాగరాజు, కోడి కిరణ్, పిల్లల నాగరాజు, అనంతుల నవీన్, రావుల రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

కొత్త రూపు సంతరించుకుంటున్న కోదాడ ఆర్టీసీ బస్టాండ్

-బస్టాండ్ అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చొరవ

-కోదాడ ॥ అక్టోబర్ 25 ॥ తెలంగాణ పత్రిక ॥
జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళానాయక్



కోదాడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌కు కొత్త రూపు తీసుకొచ్చే దిశగా అభివృద్ధి పనులు ప్రారంభమ య్యాయి. మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చొరవతో బస్టాండ్ ఆధునికీకరణ పనులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా జేసీబీల సహాయంతో బస్సులు నిలిచే ప్లాట్‌ఫామ్‌లను తొలగిస్తూ, నూతన బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారు. మట్టిని తరలించి, చదును చేసే పనులు చేపడుతున్నారు. పాత నిర్మాణాలను తొలగించి కొత్త బస్టాండ్ నిర్మాణానికి అనుగుణంగా స్థలాన్ని అభివృద్ధి చేస్తున్నారు. బస్టాండ్ ఆధునికీకరణ పూర్తయితే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. కోదాడ పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఈ అభివృద్ధి పనులు ప్రయోజనకరంగా మారనున్నాయి. అయితే నూతన బస్టాండ్ నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలు, అంచనా వ్యయం, పనుల గడువు వంటి అంశాలపై అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది.

నాగుపల్లిలో మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన

-మహిళలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



తెలంగాణ పత్రిక దమ్మపేట, అక్టోబరు 25



దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం నిర్మించనున్న సముదాయ భవ నానికి అశ్వారావుపేట శాసన సభ్యుడు జారె ఆదినారాయణ ఆదివారం శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించారు. మహిళా సంఘాల సమావేశాలు, సంఘ కార్యకలాపాలు సజావుగా నిర్వహించుకునేందుకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడనుంది. మహిళలకు అవసరమైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీసీసీ సభ్యుడు మద్దిశెట్టి సత్యప్రసాద్, గ్రామ సర్పంచ్ ఇస్లావత్ శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ కుంపటి వేణు, మారగాని నాగేశ్వరరావు, వార్డు సభ్యురాలు కాసిన కుమారి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ఇంటి నిర్మాణానికి గోలి శ్రీనివాస్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత



కల్వకుర్తి అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

వెల్దండ, మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన మల్లోజు మంజుల ఇంటి నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులోనూ తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, నాయకులు బుచ్చిబాబు, గూళ్ల వెంకటేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భజలాలు పెంచేందుకు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

-సర్పంచ్ బొప్పిడి గోపాల్..




కల్వకుర్తి అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

కడ్తాల్ మండలం ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో భూగర్భజలాలు పెంచేందుకు ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు రావిచేడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్ సూచించారు. ఆదివారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంకుడు గుంతలతో పాటు రైతులు పొలాల్లో నీటి నిల్వకుంటలు నిర్మించుకోవాలని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో ప్రస్తుత పరిస్థితుల్లో వర్షపాతం తక్కువగా నమోదైన నేపథ్యంలో ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు తమ పంట క్షేత్రాలు, బోరు బావుల వద్ద ఇంకుడు గుంతలను నిర్మించుకుని భూగర్భ జలాల పెంపునకు నడుం బిగించాలని అన్నారు.. కార్యక్రమంలో వార్డు సభ్యులు రవికుమార్, హనుమంతు నాయక్, అనిల్, నాయకులు పాండు, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి, తదితరులున్నారు..

అమ్మవారిని దర్శించుకున్న ఎత్తరి మారయ్య

-ఎల్‌నినో ప్రభావం నుంచి ప్రజలను కాపాడాలని అమ్మవారికి పూజలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25:

పలుగు పోచమ్మ అమ్మవారిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎత్తరి మారయ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎల్‌నినో ప్రభావంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, నియోజకవర్గ ప్రజలు సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పీట్ల మల్లేష్, ముద్దంగుల గండయ్య, ఇరువదిండ్ల రమేష్, సీనియర్ జర్నలిస్టు పీట్ల శివకుమార్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు లేక అయోమయంలో రైతులు

ఇల్లంతకుంట అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట: మండలంలో వరి కోతలు ప్రారంభమై సగం వరకు పూర్తయ్యాయి. అయినా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు అయోమయంలో ఉన్నారు.కేంద్రాలు లేకపోవ డంతో సగం మంది రైతులు ఇప్పటికే తమ ధాన్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు తక్కువ ధరకు అమ్ముకున్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ధాన్యం పోయొద్దని చెప్పడంతో రైతులు ఎక్కడ పోయాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు.సన్న వడ్లు రూ. 2,900 కు, దొడ్డు వడ్లు రూ. 2,000 కు అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వాపోతు న్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ధర్మపురి బస్‌స్టేషన్ ఆధునీకరణ పనులకు





-మంత్రులు పొన్నం - అడ్లూరి శంకుస్థాపన

-రూ. 2.57 కోట్ల అంచనా వ్యయంతో ఆధునిక సౌకర్యాల కల్పన

-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో రూ. 13 వేల కోట్ల మేర లబ్ధి

-2027 గోదావరి పుష్కరాల కోసం రూ. 226 కోట్లతో అభివృద్ధి పనులు

జగిత్యాల, అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ధర్మపురి బస్‌స్టేషన్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు రూ. 2.57 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆధునీకరణ పనులకు రాష్ట్ర రవాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు.

బస్‌స్టేషన్‌లో ఆధునిక సౌకర్యాలు:

ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రాజెక్టులో భాగంగా రెండు ప్లాట్‌ఫారాల విస్తరణ సీసీ పేవ్‌మెంట్ గ్రానైట్ ఫ్లోరింగ్ భవనానికి ఏసీపీ క్లాడింగ్ కొత్త మరుగుదొడ్ల నిర్మాణం సెప్టిక్ ట్యాంక్ ఏర్పాటు రూఫ్ స్లాబ్ సీలింగ్ మరమ్మతులు చేపట్టనున్నారు. అదే విధంగా వర్షపు నీటి పారుదల వ్యవస్థ అభివృద్ధి పెయింటింగ్ పల్లపు ప్రాంతాల్లో కంకర వేయడం ల్యాండ్‌స్కేపింగ్ విద్యుదీకరణ పంప్‌సెట్‌తో కూడిన బోర్‌వెల్ ఏర్పాటు చేయనున్నారు.

మహిళలకు ఉచిత ప్రయాణం ఆర్టీసీ సేవల విస్తరణ:

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 360 కోట్ల ఉచిత ప్రయాణాల ద్వారా మహిళలకు దాదాపు రూ. 13 వేల కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవలు విస్తరించడంతో పాటు బాసర భద్రాచలం ధర్మపురి గూడెం కాళేశ్వరం తదితర పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులకు మెరుగైన రవాణ సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ధర్మపురి నుంచి ముంబైకి ఏసీ బస్సు నడిపే ప్రతిపాదనను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.

ధర్మపురిలో బస్ డిపో ఏర్పాటుకు చర్యలు:

1993లో ప్రారంభమైన ధర్మపురి బస్‌స్టేషన్‌ను ఆధునిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ధర్మపురిలో బస్ డిపో ఏర్పాటు చేయాలన్న స్థానిక ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని ఎన్నికలకు ముందే డిపో నిర్మాణానికి శంకుస్థాపన జరిగేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని కోరినట్లు వెల్లడించారు.

పుష్కరాల అభివృద్ధికి రూ. 226 కోట్లు

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోని పుణ్యక్షేత్రాలు ఘాట్లు రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ధర్మపురి ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ. 10 కోట్లు పుష్కర ఘాట్లు బైపాస్ రహదారులు తదితర అభివృద్ధి పనులకు సుమారు రూ. 226 కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని బస్‌స్టేషన్ ఆధునీకరణతో వారికి మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఆలయాలు ఘాట్లు రహదారుల అభివృద్ధితో పుష్కరాల సమయంలో భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించవచ్చని తెలిపారు.

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ:

బస్‌స్టేషన్ ఆధునీకరణ పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం చేపట్టి నాణ్యత విషయంలో రాజీ పడకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు మరుగుదొడ్లు తాగునీరు విద్యుత్ పారిశుద్ధ్యం వర్షపు నీటి పారుదల వంటి సదుపాయాలు సక్రమంగా అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేస్తూ పనులను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ కుమార్ ఆర్.టి.సి. అధికారులు సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పరామర్శ

కల్వకుర్తి అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

వెల్దండ మండలంలోని బొల్లంపల్లి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది కొమ్ము రమేష్ విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై, హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.ఈ విషయాన్ని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం




ఆసుపత్రికి చేరుకొని బాధితుడిని పరామర్శించారు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా లిరూ.10,000 అందజేశారు. ఆసుపత్రి యాజమా న్యం, వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. తదుపరి వైద్య ఖర్చులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ (ఐజాక్)బొల్లంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పు అపర్ణ తిరుమలరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు గుండ్లపల్లి శ్రీని వాస్ రెడ్డి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

దోమకొండలోని గ్రంధాల శిబిరంలో

-28 యూనిట్ల రక్తం సేకరణ

కామారెడ్డి ,అక్టోబర్ 25 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలో స్థానిక మార్కండేయ మందిరం లో పద్మశాలి సంఘం –ఉగాది సిండికేట్ సంయుక్తా ఆధ్వర్యంలో తల సేమియా బాధిత చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన దోమకొండ ఎస్సై ప్రభాకర్ సార్, మరియు గ్రామ సర్పంచ్ ఐరేని నరసయ్య కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తూ ఆదర్శంగా బాలె సురేందర్,మ్యాక నాగరాజుల ను అభినందించి సన్మానించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఐవి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 7 వేల యూనిట్లకు పైగా చిన్నారులు తల సేమియా వ్యాధితో బాధపడు తున్నారని ఈ చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉంటుందని వారి ప్రాణాలను కాపాడడానికి యువత రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడానికి



ముందుకు రావాలని రక్తదాన శిబిరాలకు కావలసిన పూర్తి సహా య సహకారాలను కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఇండియన్, రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి కృషి చేస్తామని అన్నారు. రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో ముందుకు వస్తేనే సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపా డగలు గుతామని రక్తదాన శిబిరంలో పాల్గొనే రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను,స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగింది. అదేవిధంగా కార్య క్రమానికి అరటి పండ్లను విరాళం అందజేసిన మన్నె మల్లారెడ్డి గారికి మరియు బిస్కెట్ ప్యాకెట్లు అంది ంచిన పొగాకు రాజేందర్ కి, ఈరోజు వచ్చిన కి మంచి నీళ్లు అందజేసిన బొమ్మరి రాజేందర్ సాయి కిరాణం కిహృదయపూర్వక ధన్యవాదాలు అదేవిధంగా దోమకొండ రక్తదాత సమూహం నుండి ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం రక్తదానం చేసిన ప్రతి ఒక్క సభ్యునికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ రాబోయే రోజుల ఒక మళ్లీ పుర ప్రముఖుల అందరితోని మాట్లాడి మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించుకుందామని తెలియజేస్తూ రక్తదా తల సమూహంలో సభ్యత్వాన్ని అందరూ తీసుకో గలరని మీ సందర్భంగా గౌరవ సమన్వయకర్త డాక్టర్ బాలు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు మేక నాగరాజు, చేనేత సహకార సొసైటీ డైరెక్టర్ బాలే సురేందర్ మండల అధ్యక్షులు అందె గణేశ్, దోమకొండ స్థానిక విలేకరులు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది బట్టు భరద్వాజ్, డాక్టర్ అజయ్, టెక్నీషియన్లు సతీశ్,గౌతం, భారత్ లు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం







-రాష్ట్ర రవాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

-200 కోట్లతో జగిత్యాల జిల్లా తాటిపల్లి లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం

-సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

-25 ఎకరాల్లో 2,500 మంది విద్యార్థులకు ఆధునిక వసతులతో విద్య

జగిత్యాల, అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):

పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించి వారి జీవితాల్లో సమూల మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లిలో రూ. 200 కోట్ల వ్యయంతో ప్రభుత్వం నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు.

అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ:

తాను రాజకీయ ప్రస్థానం విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైందని తెలిపారు. పేద ప్రజలకు అందించగలిగే అత్యంత విలువైన సంపద విద్యేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన కులగణనలోనూ విద్య ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్న విషయం స్పష్టమైందని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగారని గురుకుల విద్యాసంస్థల్లో చదువుకున్న ఎంతో మంది నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో గురుకులాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని రాష్ట్రంలోని 326 మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల్లో కేవలం 26 పాఠశాలలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఒకే ప్రాంగణంలో నాలుగు గురుకుల విద్యాసంస్థలకు అవసరమైన భవనాలను నిర్మించేలా చర్యలు చేపట్టిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులందరూ ఒకే చోట విద్యనభ్యసించేలా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి కనీసం 10 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో తరగతులు ప్రారంభించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భోజనం పుస్తకాలు యూనిఫాంలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు పేర్కొన్నారు. గురుకులాలకు సంబంధించిన బిల్లులను గ్రీన్ ఛానల్ ద్వారా క్రమం తప్పకుండా చెల్లించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

సంక్షేమం అభివృద్ధికి సమ ప్రాధాన్యం:

ప్రజా ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు రైతులకు రుణమాఫీ రైతు భరోసా పెట్టుబడి సాయం పెంపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు షాదీ ముబారక్ కల్యాణలక్ష్మి వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ:

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో విద్యారంగానికి భారీ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముందుకు సాగుతున్నారని తెలిపారు.

జగిత్యాలలో ఇటీవల కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. తాటిపల్లిలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను 18 నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో గురుకులాలకు సొంత భవనాలు నాణ్యమైన ఆహారం వంటి సదుపాయాల కల్పనకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని పేర్కొంటూ ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మెరుగైన వసతులు కల్పిస్తోందన్నారు.

డైట్ ఛార్జీలు కాస్మోటిక్ ఛార్జీల పెంపుతో పాటు నాణ్యమైన భోజనం పుస్తకాలు యూనిఫాంలు అందిస్తున్నట్లు తెలిపారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితుల నేపథ్యంలో నీటి సంరక్షణకు అందరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గడం భూగర్భ జలాలు పడిపోవడం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సూచనల మేరకు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. సూపర్ ఎల్‌నినోను రాజకీయాలకు అతీతంగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ధర్మపురి బస్ డిపోను కోరిన వెంటనే మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. హిందూ ముస్లిం క్రైస్తవ మత పెద్దల ద్వారా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ:

ఇందిరమ్మ రాజ్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యావ్యవస్థలో అవసరమైన మార్పులు తీసుకువస్తూ ముఖ్యమంత్రి స్వయంగా విద్యారంగ అభివృద్ధిపై పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి మంత్రుల సహకారంతో జగిత్యాల జిల్లాలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ:

తాటిపల్లిలో రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లో 6 వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సుమారు 2,600 మంది విద్యార్థులకు విద్యనందించేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. నిర్మాణ పనులను 18 నెలల్లో పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

జిల్లాలో విద్యారంగ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో అభివృద్ధి సాధ్యమవుతుందనితెలంగాణ రైజింగ్ విధానం ద్వారా విద్యారంగంలో సమూల మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన సుమారు 2,600 మంది విద్యార్థులు ఒకే ప్రాంగణంలో ఆధునిక తరగతి గదులు క్రీడా మైదానాలు గ్రంథాలయం తదితర సదుపాయాలతో విద్యనభ్యసించే అవకాశం కలుగుతుందని వివరించారు. బీసీ గురుకుల జూనియర్ కళాశాలను సందర్శించినప్పుడు డైట్ ఛార్జీల పెంపుతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతున్నట్లు గమనించానని తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసన్నాంబ మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ డీసీసీ ప్రెసిడెంట్ గాజంగి నందయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి పాక్స్ చైర్మన్ కోనుగూరి దామోదర్ రావ్ సర్పంచులు కట్ట రాజేందర్ గంగారెడ్డి సర్పంచులు కౌన్సిలర్లు స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో--లానినా ప్రభావాలపై అప్రమత్తత అవసరం

-వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు.. ముందస్తు చర్యలతోనే రైతులకు రక్షణ

-వర్షపాతం అంచనాలు, నీటి నిర్వహణ, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి

ప్రత్యేక కథనం -- తెలంగాణ పత్రిక

వాతావరణ మార్పులపై అవగాహనతోనే వ్యవసాయానికి భరోసా వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు వ్యవసాయ రంగంపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎల్‌నినో, లానినా పరిస్థితులపై రైతులు, అధికారులు, ప్రజలు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది. వర్షపాతం ఎప్పుడు, ఎంత పరిమాణంలో కురుస్తుందనే అంశం పంటల సాగు, దిగుబడులు, నీటి లభ్యత, రైతుల ఆదాయంపై ప్రభావం చూపుతుంది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వాతా వ రణ అంచనాలను పరిశీలిస్తూ ముందస్తు వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకోవడం అత్యంత అవసరం. వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేయడం ద్వారా వర్షాభావం, అధిక వర్షాలు, పంటలకు నీటి కొరత వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావచ్చు. ముఖ్యంగా వర్షాధార వ్యవసాయంపై ఆధారపడే ప్రాంతా ల్లో వాతావరణ సమాచారానికి ప్రాధాన్యం ఇవ్వాలి. రైతులకు సరైన సమయంలో సూచనలు అందించడం, ప్ర త్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడం, నీటి వన రులను సమర్థంగా వినియోగించడం ద్వారా ప్రకృతి వైఎ రీత్యాల వల్ల కలిగే నష్టాలను కొంతవరకు తగ్గించవచ్చు.

ఎల్‌నినో అంటే ఏమిటి?

పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికంటే పెరిగే పరిస్థితిని ఎల్‌నినో అంటారు. ఈ మార్పులు ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ వ్యవస్థలపై ప్రభావం చూపవచ్చు. భారతదేశంలో కొన్ని సందర్భాల్లో రుతుప వనాల వర్షపా తంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నప్పటికీ, ప్రతి ఎల్‌నినో సంవత్సరంలోనూ వర్షాలు తప్పనిసరిగా తగ్గుతాయని చెప్పలేం. ఎల్‌నినో ప్రభావం తీవ్రత, ఇతర వాతావరణ పరిస్థితులు, రుతుపవనాల గమనాన్ని బట్టి వర్షపాతంలో మార్పులు సంభవిస్తాయి. అందువల్ల కేవలం ఎల్‌నినో ఉందనే కారణంతో పంటల సాగుపై నిర్ణయాలు తీసుకో కుండా, భారత వాతావరణ శాఖ విడుదల చేసే తాజా అంచనాలను పరిగణనలోకి తీసుకోవాలి.

లానినా పరిస్థితులు ఎలా ఉంటాయి?

పసిఫిక్ మహాసముద్రంలోని నిర్దిష్ట ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికంటే తగ్గే పరిస్థితిని లానినా అంటారు. ఇది కూడా ప్రపంచ వాతావరణ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. భారతదేశంలో రుతుప వనాల వర్షపా తానికి అనుకూల పరిస్థితులు ఏర్పడే సందర్భాలు ఉన్నప్ప టికీ, దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఒకే విధమైన వర్షపాతం నమోదవుతుందని భావించకూడదు. స్థానిక వాతావరణ పరిస్థితులు, రుతుపవనాల కదలికలు, గాలుల దిశ, ఇతర వాతావరణ అంశాలు కూడా వర్షపా తాన్ని ప్రభావితం చేస్తా యి. కాబట్టి లానినా పరిస్థితులు ఉన్నాయని మాత్రమే భావి ంచి అధిక వర్షాలు కురుసా ్తయని ముందుగానే నిర్ణయి ంచకూడదు.

వ్యవసాయ రంగంపై ప్రభావం

వర్షపాతంలో మార్పులు ఏర్పడితే పంటల విత్తనాలు వేయడం, మొలకెత్తడం, పంట ఎదుగుదల, పుష్పించే దశ, దిగుబడి వంటి అంశాలపై ప్రభావం పడవచ్చు. వర్షాలు ఆలస్యమైతే విత్తనాలు వేయడం ఆలస్యం కావచ్చు. వర్షాభావం ఏర్పడితే పంటలకు అవసరమైన నీరు అందక దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంటుంది. మరోవైపు, తక్కువ సమయంలో అధిక వర్షపాతం నమోదైతే పొలాల్లో నీరు నిలిచిపోవడం, నేల కోత, పంటలకు నష్టం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తమ ప్రాంతంలోని నేల స్వభావం, నీటి లభ్యత, గత వర్షపాతం, ప్రస్తుత వాతావరణ అంచనాలను పరిగణనలోకి తీసుకొని పంటలను ఎంపిక చేసుకోవాలి. విత్తనాల ఎంపిక నుంచి పంట కోత వరకు ప్రతి దశలో వ్యవసాయ శాఖ సూచనలను పాటించడం అవసరం.

నీటి నిర్వహణకు ప్రాధాన్యం

వాతావరణ మార్పుల సమయంలో నీటి నిర్వహణ కీలకంగా మారుతుంది. అందుబాటులో ఉన్న నీటిని అవసరానికి అనుగుణంగా వినియోగించడం, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం, చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులను సంరక్షించడం ద్వారా భవిష్యత్తులో నీటి కొరతను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. వ్యవసాయ భూముల్లో నీరు వృథా కాకుండా తగిన పద్ధతులు అనుసరించాలి. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో తక్కువ నీటితో పండించే పంటలపై వ్యవసాయ నిపుణుల సలహా తీసుకోవాలి. అధిక వర్షాలు కురిసే పరిస్థితుల్లో పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా పారుదల సదుపాయాలను మెరుగుపరచుకోవాలి.


ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన అవసరం

వర్షపాతం అనిశ్చితంగా ఉన్నప్పుడు ఒకే పంటపై పూర్తిగా ఆధారపడటం రైతులకు ఆర్థికపరమైన ఇబ్బందులు కలిగిం చవచ్చు. అందువల్ల ప్రాంతానికి అనుకూలమైన ప్రత్యామ్నా య పంటలు, తక్కువ వ్యవధిలో చేతికొచ్చే పంటలు, తక్కువ నీటి అవసరమయ్యే పంటల గురించి రైతులకు అవగాహన కల్పించాలి. అయితే పంట మార్పిడి లేదా ప్రత్యామ్నాయ పంటల ఎంపిక విషయంలో స్థానిక వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలి. మార్కెట్ పరిస్థితులు, విత్తనాల లభ్యత, సాగు ఖర్చులు, నేల స్వభావం, నీటి వసతి వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే తగిన నిర్ణయం తీసుకోవాలి.

శాఖల మధ్య సమన్వయం అవసరం

వాతావరణ మార్పుల వల్ల తలెత్తే సమస్యలను ఎదుర్కొ నేందుకు వ్యవసాయ, వాతావరణ, నీటిపారుదల తదితర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలి. వాతావరణ శాఖ నుంచి అందే సమాచారాన్ని రైతులకు సకాలంలో చేరవేయాలి. వర్షపాతం అంచనాలు, పంటల సాగు సూచ నలు, నీటి వినియోగం, ప్రత్యామ్నాయ పంటల వివరాలను గ్రామస్థాయిలో అందుబాటులో ఉంచాలి. వర్షాభావం లేదా అధిక వర్షాలు సంభవించే పరిస్థితుల్లో రైతులు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై ముందస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఉపయోగ ్కరంగా ఉంటుంది. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి పంటల పరిస్థితిని పరిశీలిస్తూ అవసరమైన సలహాలు అందించాలి.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్
తెలంగాణ గెల్దలన్
ప్రజల పక్షే పత్రిక..



శాస్త్రీయ సమాచారమే నిర్ణయాలకు ఆధారం కావాలి

వాతావరణానికి సంబంధించిన వార్తలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే అంచనాలను గుడ్డిగా నమ్మ కుండా అధికారిక సమాచారాన్ని పరిశీలించాలి. ఎల్‌నినో, లానినా పరిస్థితులపై వచ్చే ప్రతి సమాచారం స్థానికంగా వర్షపాతం ఎలా ఉంటుందో ఖచ్చితంగా నిర్ధారించదు. అం దువల్ల భారత వాతావరణ శాఖ, వ్యవసాయ శాఖ విడుదల చేసే తాజా సూచనల ఆధారంగా సాగు ప్రణాళికలను రూపొ ందించుకోవాలి. మొత్తంగా, వాతావరణ మార్పులను పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా, ముందస్తు అంచనాలు, నీటి వనరుల సమర్థ నిర్వహణ, ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, శాఖల సమన్వయం ద్వారా వాటి ప్రభావాన్ని తగ్గించే అవకాశం ఉంది. రైతులకు సరైన సమయంలో శాస్త్రీయ సమాచారం అందించడం, ప్రజల్లో అవగాహన పెంపొందించడం వ్యవసాయ రంగం స్థిరత్వానికి దోహదపడతాయి.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ఘనంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్-14 వాలీబాల్ పోటీలు



కరీంనగర్ అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించిన సర్పంచ్ గోదారి రాజేంద్ర ప్రసాద్ కేశవపట్నం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా 70వ ఎస్ జీ ఎఫ్ క్రీడోత్సవాల్లో భాగంగా అండర్-14 బాలబాలికల వాలీబాల్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌ను కేశవపట్నంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌనూ) ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేశవపట్నం సర్పంచ్ గోదారి రాజేంద్ర ప్రసాద్, ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్ కుమార్ హాజరయ్యారు. వీరితో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బన్సీలాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోదారి రాజేంద్ర ప్రసాద్ క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీబాల్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే నైపుణ్యం పెంపొందుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి జిల్లా ఎస్ జీ ఎఫ్ కార్యదర్శి బన్సీలాల్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని జిల్లా ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పేట అధ్యక్షులు బాబు శ్రీనివాస్, టీఎస్‌పేట కార్యదర్శి అడపు శ్రీనివాస్, టిజీ పేట అధ్యక్షులు శంకరయ్య, టీజీ పేట కార్యదర్శి శ్రీనివాస్, కొమురోజు కృష్ణ, కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా వాలీబాల్ కార్యదర్శి గిన్నె లక్ష్మణ్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, వీరపాల్, రాజ్‌కుమార్, శ్రీధర్, ప్రభాకర్ అనిల్ సతీష్ విష్ణు అనుప్ తదితరులు పాల్గొన్నారు. వీరందరి సమన్వయం, సహకారంతో అండర్-14 బాలబాలికల వాలీబాల్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ విజయవంతంగా నిర్వహించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యే క్రీడాకారులకు అతిథులు అభినందనలు తెలియజేస్తూ, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

ముధోల్ లో మినీ స్టేడియం మంజూరు కృషి చేస్తా

-ఫైనల్ లో గెలుపొందిన జట్లను అభినందించిన ఎమ్మెల్యే



ముధోల్:25అక్టోబర్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో మినీ క్రికెట్ స్టేడియం మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. ఆదివారం ముధోల్ లోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల మైదానంలో నిర్వహించిన ఫ్రెండ్షిప్ క్రికెట్ టోర్నమెంట్ కు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని అన్నారు. ముధోల్ లో మినీ స్టేడియానికి అనుకూలమైన స్థలం ఉందని త్వరలో స్టేడియం మంజూరు చేయిస్తానన్నారు. అదేవిధంగా బైంసా మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తు మాట్లాడుతూ ముధోల్ మైదానంలో తాను క్రికెట్ ఆడిన అనుభూతులను గుర్తుకు చేసుకున్నారు. ముధోల్, బైంసాలో కులమతాలకు అతీతంగా క్రీడ స్ఫూర్తిని కలిగి ఉండి క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వస్తారని పేర్కొన్నారు. అనంతరం వారం రోజులుగా నిర్వహించిన ఫ్రెండ్ షిప్ క్రికెట్ టోర్నమెంట్లో మొదటి బహుమతిగా టెక్నో ముధోల్ రూ.30వేలు, ద్వితీయ బహుమతిగా సర్పంచ్ 11 ధర్మాబాద్ జట్టుకు రూ.15 వేల తో పాటు బహుమతులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముధోల్, అష్ట సర్పంచ్ లు ఏజాజుద్దీన్, రావుల శ్రీనివాస్, కాంగ్రెస్,బీజేపీ మండల అధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య,కోరి పోతన్న, ఎస్సై బిట్ల పెర్సిస్,ఈవో ఆన్వర్ ఆలీ,నాయకులు తాటివార్ రమేష్, పట్టెపురం సతీష్ రెడ్డి,ఇమ్రాన్ ఖాన్,జీవన్, శ్రీనివాస్, మగ్దమ్,నిర్వాహకులు విష్ణు, అఫ్రోజ్, మేరాజ్ ఖాన్, దదా, సికిందర్, తోపాటు తదితరులున్నారు

ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అసత్య ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు



వేలేరు అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక):

వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ నాయకులు చేసిన అసత్య ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బిల్లా యాదగిరి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి సంపత్, కాంగ్రెస్ నాయకుడు రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు కొనసాగుతున్నాయని తెలిపారు. సాగునీటి సరఫరా, ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాల నిర్మాణానికి నిధుల మంజూరు, గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం వంటి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు తమ ఉనికిని కాపాడుకునేందుకే ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.కడియం శ్రీహరి అంటేనే అభివృద్ధి అభివృద్ధి అంటేనే కడియం శ్రీహరి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజు, దయాకర్, రాజు యాదవ్, భగవాన్, రవి, అంజయ్య, ఐలయ్య, రాకేష్ రెడ్డి, చిరంజీవి, రజినీకాంత్ యాదవ్, సురేష్, సారయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

భూపతిపూర్ ఉపాధ్యాయుడు బొల్లె చిన్నయ్య కు గౌరవ డాక్టరేట్ పురస్కారం



రాయికల్ మండల అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక):

విద్యారంగంలో 31సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యాబోధన విశిష్ట సేవలు అందిస్తూ ,విద్యార్థుల ఉన్నతికి పాటుపడుతూ,విద్యార్థులలో విద్యా నైపుణ్యం పెంచి పాఠశాలలో డ్రాపౌట్ లు తగ్గిస్తూ,పాఠశాలల్లో విద్యార్థుల చేరికలకు సహకరిస్తున్న ,పలు సామాజిక అంశాల్లో పాల్గొంటూ,విద్యారంగానికి తనవంతు కృషి చేసినందుకు గాను ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య కు లూసియానా యూనివర్సిటీ (అమెరికా) వారు , చిన్నయ్య సేవల్ని గుర్తిస్తూ పుణె లో ఆదివారం జరిగిన అవార్డ్స్ ప్రదానోత్సవంలో బొల్లె చిన్నయ్యకు యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పురస్కారం ప్రదానం చేశారు. తనకు పురస్కారం రావడానికి కృషిచేసిన తెలంగాణ కో ఆర్డినేటర్ కాయితి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య గతంలో వీరి సేవలకు గాను గ్రామీణ కళాజ్యోతి,మండల ,జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా,లయన్స్ క్లబ్ జోనల్ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా, ఆంధ్ర రత్నం, బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఆత్మబంధువు పురస్కారాలను అందుకున్నారు.వీరికి అవార్డ్ రావడం పట్ల టీర్ టిఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుంగూరీ సురేష్,గుర్రం శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు గోవర్ధన్,విజయనందురావు,రాజు, ముక్కెర శేఖర్,జిల్లా, మండల నాయకులు గుట్ట సత్యనారాయణ, పుర్రె శ్రీనివాస్, ఆకు రమేష్, బొల్లె గంగాధర్, పెండెం విజయరాం,పల్లి రాజేందర్, కూరగాయల సురేష్, కోల రాజగోపాల్ ,రమణి, ఉపాధ్యాయులు మరియు భూపతిపూర్ సర్పంచ్ గుర్రం భావన మహేందర్, ఉపసర్పంచ్ మూగల సంజీవ చారి ,నాయకులు చంద్రశేఖర్, రాజేంద్ర ప్రసాద్, తదితరులు అభినందించారు.

చేవెళ్ల మార్కెట్ యార్డులో గంజాయి కలకలం.. ముగ్గురు మైనర్లు పట్టివేత

-12.55 గ్రాముల గంజాయి, మూడు సెల్‌ఫోన్లు, స్కూటర్ స్వాధీనం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25, (తెలంగాణ పత్రిక)

చేవెళ్ల మార్కెట్ యార్డు వద్ద గంజాయి సేవిస్తున్న ముగ్గురు మైనర్లను చేవెళ్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 12.55 గ్రాముల గంజాయి, మూడు మొబైల్ ఫోన్లు, నంబర్ ప్లేట్ లేని టీవీఎస్ ఎన్‌టార్క్ స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన అక్టోబర్ 24న మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం మధ్యాహ్నం సుమారు 1.45 గంటలకు చేవెళ్ల మార్కెట్ యార్డు వద్దకు చేరుకున్న పోలీసులు అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురిని గుర్తించి విచారించారు. ఈ క్రమంలో వారు గంజాయి సేవిస్తున్నట్లు వెల్లడైంది. వారిలో ఒకరి వద్ద 12.55 గ్రాముల గంజాయితో పాటు మూడు మొబైల్ ఫోన్లు, నంబర్ ప్లేట్ లేని టీవీఎస్ ఎన్‌టార్క్ స్కూటర్‌ను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిర్వహించిన డ్రగ్ పరీక్షల్లో ముగ్గురికీ గంజాయి (టెట్రాహైడ్రోకాన్నబినాల్--టి హెచ్ సి)పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు పోలీసులు వెల్లడించారు. పట్టుబడిన ముగ్గురూ 17 ఏళ్ల వయస్సు గల మైనర్లు కావడంతో, చట్ట ప్రకారం తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత అధికారుల ముందు హాజరుపరిచేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పోలీసులు సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం లేదా వాటి అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ

-మీ ఓటు హక్కు మీ గౌరవం ..మీ భవిష్యత్తు పట్టభద్రుల గొంతుక

-మండల అధ్యక్షుడు పోగు శ్రీనివాస్

పాలకుర్తి,అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక):

ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు ఎంతో విలువైనది. పట్టభద్రుల గొంతుక ప్రజాస్వామ్యంలో బలంగా వినిపించాలంటే అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యం.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఓటరు నమోదు కోసం పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓటరు నమోదు సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పట్టభద్రులు ఓటరు నమోదుకు సంబంధించి అవసరమైన సహాయం పొందేందుకు ఈ కేంద్రాన్ని సంప్రదించవచ్చు. మన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండటం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావడం ప్రతి పౌరుడి బాధ్యత కావున



అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకొని ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము. ఓటు మన హక్కు దాని వినియోగం మన బాధ్యత ఓటరు నమోదు సహాయ కేంద్రం పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పాలకుర్తి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగు శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టభద్రుల ఓటరు నమోదు ప్రాముఖ్యతను వివరిస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు నమోదుకు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మాజీ మండల అధ్యక్షుడు గిరగాని కుమార్ పులి గణేష్ ఎండి మదర్ వీరమనేని యాకాంతరావు కమ్మగాని నాగయ్య గౌడ్ సుధాకర్ రెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు సెల్ నెంబర్ 9912490497 సెల్ నెంబర్ 9052061580



అక్టోబర్ 26న మహా ధర్నాను జయప్రదం చేయండి

-హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

-నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

-హమాలీ (సిఐటియు) సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

పాలకుర్తి అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక):

కార్మికుల హక్కుల పరిరక్షణ, సామాజిక భద్రత సాధన కోసం అక్టోబర్ 26న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న మహాధర్న కార్యక్రమంలో హమాలీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు మండల నాయకులు పెండ్లి భాస్కర్, అంబటి సోమయ్య, ఏనుగతల వెంకన్న, జి కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలో గుడివాడ చౌరస్తాలో హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ కార్యక్రమం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ఐక్యంగా తిప్పికొట్టాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు, హమాలీ కార్మికులకు ప్రమాద బీమా 25 లక్షలు ఇవ్వాలని, నెలకు 9000 రూపాయల పెన్షన్, ఈఎస్ఐ ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని వారు పేర్కొన్నారు. ప్రతి కార్మికునికి వ్యక్తిగత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబటి సోమయ్య,

ఏనుగు తల వెంకన్న, ఎడవల్లి కుమార్, సమ్మన్న, కరీం, సారయ్య, మైబు, జి. ఎల్లయ్య, షేర్ సమ్మయ్య, దండు కృష్ణ, ఫరీదు, ఏ. రాజు, కే. అశోక్, ఉప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం.. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలి

-తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలపై అవగాహన కల్పించాలి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25, (తెలంగాణ పత్రిక)





ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగు చేసే ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ సీఎండీ జితేష్ వి. పాటిల్ సూచించారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని నందిగామ, ఫరూక్‌నగర్ మండలాలతో పాటు షాద్‌నగర్ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నందిగామ మండలం చేగూరు వద్ద ఉన్న కేటీ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించి పంటల సాగు, వర్షాభావ పరిస్థితులు, రైతులకు అందించాల్సిన సూచనలపై అధికారులతో చర్చించారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవడం ఎంతో ముఖ్యమని సీఎండీ పేర్కొన్నారు. అధిక నీరు అవసరమయ్యే పంటలపై మాత్రమే ఆధారపడకుండా, స్థానిక వాతావరణ పరిస్థితులు, భూసారం, నీటి లభ్యత, మార్కెట్ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని సాగు చేపట్టాలని సూచించారు. సజ్జ, జొన్న, రాగి, కంది, పెసర, మినుము, వేరుశనగ వంటి తక్కువ నీటితో పండించే పంటలతో పాటు అనుకూలమైన కూరగాయలు, పూల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలపై పూర్తిగా ఆధారపడకుండా చిరుధాన్యాలు, ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వర్షపాతం తగ్గిన పక్షంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు ప్రణాళికతో పంటలను ఎంచుకోవాలని, రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, సాగు సూచనలు అందించేందుకు పరిశోధనా కేంద్రాలు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. కరువు ప్రభావిత ప్రాంతాలకు అనువైన పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం స్థానిక అధికారులతో మాట్లాడిన సీఎండీ, పంటలు చివరి దశలో ఉన్నందున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యటన సందర్భంగా రైతులతో మాట్లాడి వారి పరిస్థితులు, సాగు సంబంధిత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ విద్యుత్ శాఖ డీఈ శ్యాంసుందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 25





ఓదెల: ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తనయుడు ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సాహంగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దాసరి ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ప్రశాంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండి నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని వేడుకోవడం జరిగిందని అన్నారు కార్యక్రమంలో మ్యాడ గోని శ్రీకాంత్ గౌడ్ మాజీ సర్పంచ్ ఓజ్జా శ్రీనివాస్ యాదవ్ నాయకులు చర్లపల్లి సురేష్ గౌడ్ గడ్డం అజయ్. బినవేని పరుశరాములు. సెనవేన .శ్రీకాంత్. ముదిరాజ్ నల్లగోని వీరన్న చెవి నాయక్ దొడ్డిపల్లి శ్రీనివాస్ పూసాల సుమన్ గట్టు వినయ్ దొడ్డిపల్లి కుమార్ తోడి సంపత్ సెరుకు సాగర్ చౌదరి రమేష్ అజయ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

అనుమతుల పేరిట అక్రమ మట్టి రవాణా

-అర్ధరాత్రి అక్రమంగా మోరం తవ్వకాలు
-మట్టి మాఫియాకు కొమ్ముకాస్తున్న అధికారులు
-అర్ధరాత్రి ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు
-చోద్యం చూస్తున్న రెవెన్యూ ఇరిగేషన్ పోలీస్ యంత్రాంగం

టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25





రెవెన్యూ ఇరిగేషన్ పోలీస్ యంత్రాంగం అండదండాలతో అర్ధరాత్రి మట్టి అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది అర్ధరాత్రి అక్రమంగా మొరం తవ్వకాలు చేస్తున్న మట్టి మాఫియాకు కొమ్ముకాస్తున్న అధికారులు అర్ధరాత్రి ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు చేస్తున్నప్పటికీ చోద్యం చూస్తున్న రెవెన్యూ ఇరిగేషన్ పోలీసు యంత్రాంగం మెదక్ జిల్లా టేక్మాల్ మండలం కాద్లూర్ గ్రామ శివారులో అర్ధరాత్రి మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి టేక్మాల్ మండలానికి చెందిన వ్యక్తులు యదేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మట్టి తరలింపునకు పాల్పడుతున్నారు గ్రామంలో యువకులు మా గ్రామం నుండి మట్టి తరలించవద్దని ఎన్నిసార్లు మట్టి మాఫియాలను అడ్డుకొని మొరపెట్టుకున్న నామమాత్రానికి ఆపివేసి మళ్లీ యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు అర్ధరాత్రి తర్వాత మొరం తవ్వకాలు మాత్రం ఆగడం లేదు మట్టి మాఫియా కుబేరులు ఒక టిప్పర్ కు 3000 నుండి 4000 వరకు డబ్బులు కుదుర్చుకొని బోడ్మాట్ పల్లి హైవే వెంచర్లలకు తరలిస్తున్నారు ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు చూస్తున్నారు పోలీస్ యంత్రాంగానికి ఇన్ఫర్మేషన్ ఇచ్చినప్పటికీ కూడా వారు సంఘటన స్థలానికి రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది ముడుపుల ముసుగులో ఉన్నారా అనే కోణంలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా మట్టి మాఫియాలకు అడ్డుకట్ట వేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు

వివరణ తెలంగాణ పత్రిక రిపోర్టర్ మైనింగ్ సీఐ రషీద్ రెడ్డిని వివరణ కోరగా ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్నట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

సామాజిక న్యాయం, ఓటు హక్కుల పరిరక్షణే లక్ష్యం

-జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కీలక వ్యాఖ్యలు

కామారెడ్డి, అక్టోబర్ 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)



తమిళనాడులోని విరుదునగర్‌లో గల సలోయి హోటల్‌లో కన్యాకుమారి పార్లమెంట్ సభ్యులు విజయ్ వసంత్ తోకలిసి కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే, మైనారిటీల సంక్షేమ కమిటీ చైర్మన్ తోట లక్ష్మీకాంతరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కుల ప్రాధాన్యతపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. సామాజిక న్యాయం, సామాజిక సమ్మిళితత్వానికి తమిళనాడు ఎంతో ప్రాధాన్యతనిచ్చిందని, పెరియార్, కామరాజ్ నాడార్ వంటి మహనీయుల ఆశయాలు సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడే వారికి స్ఫూర్తినిస్తా యని పేర్కొన్నారు. మన ఓటు మన హక్కు.. మన ప్రజాస్వామ్య గుర్తింపు" అనే భావనను ప్రస్తావిస్తూ, ఎన్నికల సంఘం చేపడు తున్న సర్పక్రియపై ఆందో ళన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియలో పేదలు, మైనా రిటీలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, సామాన్య ప్రజల ఓటు హక్కులకు ఎలాంటి నష్టం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. గాంధేయ సత్యాగ్రహం, శాంతియుత ప్రజాస్వామ్య ఉద్యమా ల ద్వారా ప్రజలు తమ హక్కుల కోసం గొంతెత్తాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ప్రజల్లో అవ గాహన పెంపొందించాలని, ఇంటింటికీ వెళ్లి ఓటు హక్కుల ప్రాధాన్యతను వివరించాలని సూచించారు.

రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతు

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య విలువలు, ప్రజల హ క్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్నారని పేర్కొ ం టూ, సమానత్వం, సామాజిక న్యాయం, సమ్మిళిత భా రతదేశ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావే శంలో తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ఎం.ఎస్. కామరాజ్, విరుదు నగర్ వెస్ట్ జిల్లా అ ధ్యక్షులు శ్రీ వి. రాజమోహన్, విరుదు నగర్ ఈస్ట్ జి ల్లా అధ్యక్షులు శ్రీ ఎం. కృష్ణమూర్తి, శివగంగ జిల్లా అధ్యక్షులు శ్రీ సెంచి కుమార్ గాం ధీ, రామనా థపురం జిల్లా డిసిసి అధ్యక్షులు ఇరంగూర్ పాండి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెరుచుకోని వరి కొనుగోలు కేంద్రాలు.. దళారుల చేతిలో రైతు

ఇల్లంతకుంట, అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలో వరి కోతలు సగం పూర్తయినా ఇప్పటివరకు ఒక్క కొనుగోలు కేంద్రం కూడా తెరుచుకోలేదు.మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ధాన్యం పోయవద్దని చెప్పడంతో, స్థలం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం ఎక్కడ ఆరబెట్టాలో, ఎక్కడ నిల్వ చేయాలో తెలియక అయోమయంలో ఉన్నారు.కేంద్రాలు లేకపోవడంతో సగం మంది రైతులు ఇప్పటికే ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకున్నారు. సన్న వడ్లు రూ. 2,900 కు, దొడ్డు వడ్లు రూ. 2,000 కు దళారులు కొనుగోలు చేస్తున్నారు.వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్టీలకు కేటాయించాలి

-కాంగ్రెస్ పార్టీకి ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్నాం.. ఈసారి అవకాశం కల్పించాలి ఎరుకల యాదయ్య

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక)

చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ పదవిని ఈసారి ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించి, తమ వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని చేవెళ్లకు చెందిన ఎరుకల యాదయ్య కోరారు. కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఎస్టీ సామాజిక వర్గానికి ఇప్పటివరకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిలో అవకాశం దక్కలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం సుమారు 13 సంవత్సరాలుగా సేవలందిస్తున్నామని, తమ సామాజిక వర్గానికి కూడా రాజకీయంగా తగిన గుర్తింపు లభించాలని యాదయ్య విజ్ఞప్తి చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ఎస్టీ నాయకులు, కార్యకర్తల సేవలను గుర్తించి, ఈసారి చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించాలని కోరారు. పార్టీ అధిష్ఠానం, సంబంధిత నాయకులు తమ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, ఎస్టీలకు అవకాశం కల్పించాలని ఎరుకల యాదయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం దిశగా తమ వర్గానికి పదవి కేటాయిస్తే పార్టీకి మరింత బలం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.

మిల్లర్ల అరెస్టులను ఖండిస్తున్నాం

-ములుగులో రాజ్యాంగ హత్య.. కాంగ్రెస్ ప్రభుత్వంపై చిట్టిమల్ల సమ్మయ్య విమర్శలు


మంగపేట, అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):



ములుగు జిల్లాలో రైస్ మిల్లర్లకు సంబంధించిన పరిణామాలను మాల మహానాడు రాష్ట్ర పాలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య తీవ్రంగా ఖండించారు. రైస్ మిల్లర్ అసోసియేషన్ ఎన్నికల నేపథ్యంలో బాదం ప్రవీణ్‌తో పాటు పలువురిని అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆయన ఆరోపించారు. తెల్లవారుజామున బాదం ప్రవీణ్‌ను అదుపులోకి తీసుకుని హన్మకొండ సీఐడీ స్టేషన్‌కు తరలించారని, అలాగే సీనియర్ మిల్లర్లు హరినాథం రఘు, ఉత్తమ్ రెడ్డి, మోహన్ ఇళ్లపై టాస్క్‌ఫోర్స్ పోలీసులతో దాడులు చేయించారని సమ్మయ్య ఆరోపించారు. మిల్లర్లను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో మిల్లర్ల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే బాదం ప్రవీణ్‌ను లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిపై చర్యలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు.బాదం ప్రవీణ్‌తో పాటు అదుపులోకి తీసుకున్న మిల్లర్లను వెంటనే విడుదల చేయాలని, ఈ ఘటనపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్ అసోసియేషన్ ఎన్నికలను ఎలాంటి పోలీసు జోక్యం లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించాలని కోరారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఈ వ్యవహారాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. మిల్లర్లకు, బాదం ప్రవీణ్‌కు మాల మహానాడు అండగా ఉంటుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని చిట్టిమల్ల సమ్మయ్య స్పష్టం చేశారు.

జెండా ఎగరేసిన అమాలి యూనియన్ ప్రతి నిధులు

కామారెడ్డి ,అక్టోబర్ 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ గ్రామంలో గల హమాలీ కార్మికులు తెలంగాణ హమాలీ కార్మిక యూనియన్ అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ యొక్క జెండా ను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది ఇందులో దోమకొండ గ్రామ హమాలీ సంఘం సభ్యులు నాగారపు స్వామి, నాగారపు రాజయ్య, నాగారపుపెద్దరాజయ్య, నాగారపు నర్సింలు, మాడూరి సురేష్ కుమార్, ఇమ్మడిఆనంద్ కుమార్, పిడుగు ప్రశాంత్, బండారి నరేష్, పోతురాజు శ్రీను, అబ్రబోయిన రవీందర్, అబ్రబోయిన స్వామి పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్ రవి నాయక్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 25

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో వివిధ ప్రాంతాల నుండి ప్రతి ఆదివారం విష పురుగుల కాటుకి ఐరన్ లక్ష్మయ్య పేరుతో మంత్రం వేసుకోవడానికి గంభీరావుపేట మండల కేంద్రానికి వస్తుంటారు అందులో భాగంగా మంత్రానికి వచ్చిన వారిలో ఒక వ్యక్తిది ఆటోలో ఫోన్ పోగొట్టుకోవడంతో అట్టి ఫోను తాలూకు వ్యక్తిని తెలుసుకున్న ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షులు ఇబాదుల్లా ఖాన్ ఉపాధ్యక్షులు గుడికాడ మహేష్ క్యాషియర్ ఈరబోయిన జనార్ధన్ రైటర్ సుందరగిరి శంకర్ సభ్యులు రమేష్ నాయక్ సలీం ముజీబ్ చాంద్ ఎల్లయ్య దేవయ్య దేవయ్య ధనుంజయ్ తో కలసి ఫోన్ దొరికిన వ్యక్తి రవి నాయక్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి తిరిగి అప్పగించడం జరిగింది ఫోన్ అందుకున్న వ్యక్తి ఆదర్శ ఆటో యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

పిఏ మనవరాలు ఫంక్షన్ లో పాల్గొన్న షబ్బీర్ అలీ



కామారెడ్డి, అక్టోబర్ 25 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్డులో గల కింగ్స్ కన్వెన్షన్ లో ఆదివారం జరిగిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ పిఏ గంగాధర్ మనుమని తొట్టెల కార్యక్రమంలో కుటుంబ సమేతంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పాల్గొన్నారు.

పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి

-ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25:




హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు నిజాంపేట సర్కిల్ పరిధిలోని బండారి లేఔట్ డివిజన్ 275లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. స్థానిక డివిజన్ అధ్యక్షుడు భిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జీహెచ్ఎంసీ మూసాపేట మాజీ కార్పొరేటర్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఎమ్మెల్సీ ఓటరు నమోదు కన్వీనర్ కొడిచెర్ల మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భిక్షపతి యాదవ్ మాట్లాడుతూ అర్హత కలిగిన పట్టభద్రులందరూ ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ విధానంలో తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటు హక్కు ద్వారా శాసనమండలిలో తమ సమస్యలను ప్రస్తావించే ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఓటరు నమోదుపై విద్యావంతులు అవగాహన పెంచుకుని, ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కన్వీనర్ సచిన్, కో-కన్వీనర్ ఫణి, ఓబీసీ అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు మల్లేష్, సోషల్ మీడియా కన్వీనర్ కూనా ప్రసాద్, సుమన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కొలుముల దామోదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్ష శిబిరం

-గ్రామ సర్పంచ్ - మూల మంగ

మందమర్రి మండలం (రామకృష్ణాపూర్) : తెలంగాణ పత్రిక



ధర్మారం మండలం రామయ్య పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొలుముల దామోదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా రామ య్య పల్లె గ్రామ ప్రజలు సుమారుగా వంద మంది వరకు కంటి పరీక్షలు చేయించుకొవడం జరిగిందని గ్రామ సర్పంచ్ మూల మంగ తెలిపారు. అదేవిధంగా ఎవరైతే కంటి పరీక్షలు చేయించుకున్నారో వారికి కళ్ళజోడు ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు కొలుముల దామోదర్ కి గ్రామ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు సంతోష్ కుమార్, వార్డ్ మెంబర్లు ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల సాగుతో రైతులకు అధిక ఆదాయం

-పంట మార్పిడిని ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి ,అక్టోబర్ 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రైతులు కూరగాయ పంటలు పండించి అధిక లాభాలు అర్జించవచ్చునని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ రైతులకు సూచించారు.కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండలం గురజకుంట గ్రామంలో పంట మార్పిడి చేపట్టి కూరగాయల సాగు చేస్తున్న రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా ప్రత్యేక రాయితీలు అందిస్తోంది. ఇందులో భాగంగా కూరగాయల సాగుకు ఎకరాకు రూ.9,600, మల్చింగ్ విధానం కోసం ఎకరాకు రూ.8,000 చొప్పున మొత్తం రూ.17,600 వరకు రాయితీ అందించనున్నట్లు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు తెలిపారు. గురజకుంట గ్రామానికి చెందిన 58 మంది రైతులకు ఈ పథకం కింద సుమారు రూ.4 లక్షల మేర ప్రభుత్వం నుంచి రాయితీలు మంజూరయ్యాయి. రాయితీలతో లబ్ధి పొందిన రైతులు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారిని కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కూరగాయల సాగుపై దృష్టి



సారించాలని సూచించారు. పంట మార్పిడి ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు సాగులో కొత్త పద్ధతులను అనుసరించి మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు.

రైతులకు పెట్టుబడి భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం.

రైతులు సాగు ప్రారంభించే సమయంలో ఎదుర్కొనే పెట్టుబడి భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం వివిధ రకాల ప్రోత్సాహకాలను అందిస్తోందని షబ్బీర్ అలీ గారు అన్నారు. కూరగాయల సాగుకు అందించే రాయితీలు రైతులకు ఆర్థికంగా తోడ్పడటంతో పాటు వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మల్చింగ్ విధానం వల్ల నేలలో తేమను కాపాడుకోవడం, కలుపు మొక్కల నియంత్రణ, నీటి వినియోగాన్ని సమర్థంగా నిర్వహించడం వంటి ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. రైతులు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ, ఉద్యాన శాఖ అధికారుల సూచనలు పాటించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన సహకారం అందిస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

రైతులకు అండగా నిలవడం, వారి ఆదాయాన్ని పెంచడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. రైతులకు అందుతున్న రాయితీలు, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు చేరేలా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గురజకుంట గ్రామ రైతులకు రాయితీలు మంజూరు కావడం సంతోషకరమని, భవిష్యత్తులోనూ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో కూరగాయల సాగును మరింత విస్తరించి మెరుగైన ఆదాయం సాధించేందుకు కృషి చేస్తామని రైతులు తెలిపారు. తమకు రాయితీలు అందేలా సహకరించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, గంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బిక్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగన్నగారి నరేందర్ రెడ్డి, గురజకుంట గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి, తిప్పాపూర్ గ్రామ సర్పంచ్ కుంట లింగారెడ్డి, లబ్ధిదారులైన రైతులు తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి



-సామాజిక మాధ్యమాల్లో అవాస్తవాలను ప్రచారం చేయొద్దు

-యువతకు బీజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యురాలు కసిరెడ్డి సింధూరెడ్డి పిలుపు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,

అక్టోబరు 25,(తెలంగాణ పత్రిక)





ఆమె యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సింధూరెడ్డి మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా యువత ముందుకు సాగాలని సూచించారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు.

సామాజిక మాధ్యమాల వినియోగంలో బాధ్యత అవసరం

సామాజిక మాధ్యమాల్లో ఏదైనా సమాచారాన్ని ఇతరులతో పంచుకునే ముందు దాని నిజానిజాలను ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని సింధూరెడ్డి సూచించారు. అవాస్తవాలు, నిర్ధారణ కాని సమాచారాన్ని ప్రచారం చేయకుండా జాగ్రత్త వహించాలని యువతకు హితవు పలికారు. సమాజంలో సమాచార వ్యాప్తికి సామాజిక మాధ్యమాలు కీలక వేదికలుగా మారిన నేపథ్యంలో, వాటిని బాధ్యతాయుతంగా వినియోగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించే 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వేలాది మంది యువత వీక్షించారు. యువతలో దేశాభివృద్ధి పట్ల అవగాహన పెంపొందించడం, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో వారిని భాగస్వాములను చేయడం వంటి అంశాలు యువ సంవాద్ కార్యక్రమంలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి..

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రేవెల్లి రాజలింగం ప్రమాణ స్వీకారం

కరీంనగర్ అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక



ఎరుకల జాతి ముద్దుబిడ్డ రాజలింగంకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపిన ఎరుకల సంఘ నాయకులు మానకొండూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎరుకల జాతి ముద్దుబిడ్డ రేవెల్లి రాజలింగం ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ ఎరుకల ఉద్యోగుల సమైక్య నాయకులు, బహుజన ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధులు, ఎరుకల సంఘ నాయకులు హాజరై రాజలింగం గారిని ఘనంగా సన్మానించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎరుకల సామాజిక వర్గానికి చెందిన రేవెల్లి రాజలింగం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం ఎరుకల జాతికి గర్వకారణమని, సమాజంలోని యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రాజలింగం తన పదవీకాలంలో రైతుల సంక్షేమానికి, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తూ, రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పాటుపడుతూ మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని కోరారు. ఎరుకల జాతి అభ్యున్నతికి, సామాజిక చైతన్యానికి ఇటువంటి నాయకత్వం ఎంతో అవసరమని, రాజలింగం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఎరుకల ఉద్యోగుల సమైక్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వొలగుతుల పోచయ్య ఎరుకల ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు బిజిలి శ్రీనివాస్ బహుజన ఏకలవ్య ఫౌండేషన్ అధ్యక్షులు మానుపాటి రాజయ్య , సంఘ నాయకులు బిజిలి తిరుపతి, రేవెల్లి కనకయ్య, రేవెల్లి అనిల్, అనుముల జితేందర్ తదితరులు పాల్గొని నూతన చైర్మన్ రేవెల్లి రాజలింగం గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎరుకల జాతి ముద్దుబిడ్డ రేవెల్లి రాజలింగం గారి నాయకత్వంలో మానకొండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మరింత అభివృద్ధి చెందాలని నాయకులు ఆకాంక్షించారు.

ఢిల్లీలో జాతీయ అవార్డును అందుకున్న ఓదెలు కుమార్

కరీంనగర్ అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు భాష బత్తిని ఓదెలు కుమార్ ఢిల్లీలో జాతీయ స్థాయి వరల్డ్ అలైన్స్ ప్రిన్స్ పాల్ సమ్మేటివ్ ఆధ్వర్యంలో అవార్డును అందుకున్నాడు. ఆదివారం ఢిల్లీలోని లూటీ మార్క్ దేశ్‌ముఖ్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా నుంచి ఎంపికైన ఓదెలు కుమార్ ఇండియా స్కూల్ లీడర్‌షిప్ 20 26 అవార్డును ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందుకున్నారు. 29 సంవత్సరాలు పాటు ఉపాధ్యాయ అభివృద్ధిలో చేసిన సేవకు ఈ గుర్తింపు లభించింది. ఉపాధ్యాయులకు వృత్యంత శిక్షణ, సైన్స్ ప్రయోగ దీపికలు, ఉపాధ్యాయుల దీపికలు, వర్క్ బుక్స్ తో పాటు టీవీలో పాఠ్యాంశ బోధనలను విద్యార్థులకు నిత్యజీవితం అన్వయించే విధంగా సైన్స్ పాఠాలను బోధించినందుకు ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఇండియా స్కూల్ లీడర్‌షిప్ సమ్మేట్ అండ్ అవార్డు ఫౌండర్ అండ్ చైర్ పర్సన్ దీపిక, వైస్ ప్రెసిడెంట్ విజ్ఞా రివేరా, ఛాన్సలర్ సందీప్ మారవా, చైర్ పర్సన్ అంజు సానియాల్ జాతీయ, అంతర్జాతీయ స్థాయి డెలిగేట్ సమక్షంలో ఈ అవార్డును ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఓదెలు కుమార్ ను చిగురుమామిడి మండలం ఎంఈఓ సిహెచ్ జయప్రద, ఇందుర్తి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎన్ తిరుపతి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

తెలంగాణ రక్షణ సేనలోకి భారీగా మహిళల చేరికలు

కామారెడ్డి, అక్టోబర్ 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీలో టీఆర్ఎస్ పార్టీ దళిత విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన ఎం. సంజీవ్ గారిని తెలంగాణ రక్షణ సేన మహిళా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మండల టీఆర్ఎస్ పార్టీ నాయకుడు బండివార్ హనుమాండ్లు గారితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని పలువురు మహిళలు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన మహిళలకు నాయకులు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మాధురి, ఝాన్సీ, సుమన్ రాణి, రాజేశ్వరి, అనురాధ, రేష్మ, పూజ, మంగుబాయి, మంజుల, లక్ష్మమ్మ, జనవరి తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు. నాలుగో వార్డులో సమస్యలు పరిష్కరించాలి: ఎం. సంజు ఈ సందర్భంగా ఎం. సంజు మాట్లాడుతూ, బిచ్కుంద మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామపంచాయతీల్లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా నాలుగో వార్డులోని పలు వీధుల్లో మురికి కాలువలు, సీసీ రోడ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నాలుగో వార్డులో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, వెంటనే బోర్‌వెల్ మంజూరు చేసి ప్రజల



తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎం. సంజు డిమాండ్ చేశారు. 2029 ఎన్నికల్లో జుక్కల్ నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగరవేస్తాం త్వరలోనే బిచ్కుంద మున్సిపాలిటీతో పాటు అన్ని మండల కేంద్రాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు, సభ్యత్వ నమోదు, పార్టీలో చేరికల కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని2029 ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత నాయకత్వంలో ప్రజలు, కార్యకర్తలు పార్టీకి మద్దతుగా నిలవాలని నాయకులు పిలుపునిచ్చారు. రానున్న 2029 ఎన్నికల్లో జుక్కల్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఈసారైనా అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు దక్కేనా

-గతంలో డ్రాలో ఎంపికైన లబ్ధిదారులకు మళ్లీ నిరీక్షణేనా?

-ప్రభుత్వ మార్గదర్శకాల మార్పులపై పేదల్లో ఆందోళన.. పారదర్శక ఎంపికకు డిమాండ్

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 25

ఓదెల మండల కేంద్రంలో సొంత ఇల్లు లేక ఏళ్ల తరబడి అద్దె ఇళ్లలో, పూరి గుడిసెల్లో జీవిస్తున్న నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎప్పుడు అందుతాయన్న ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో అర్హతల పరిశీలన అనంతరం డ్రా ద్వారా ఎంపికైన లబ్ధిదారుల్లో ఇప్పటికీ ఇళ్లు అందకపోవడంతో వారి ఆశలు ఆవిరవుతున్నాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనైనా తమకు న్యాయం జరుగుతుందా? లేక మరోసారి నిరీక్షణ తప్పదా? అన్న ఆందోళన బాధిత కుటుంబాల్లో వ్యక్తమవుతోంది.

మూడు వెబ్‌సైట్ల ద్వారా అర్హతల పరిశీలన!

గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల కోసం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అర్హుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు లబ్ధిదారులు గుర్తుచేస్తున్నారు. హౌసింగ్, విద్యుత్, ధరణి వెబ్‌సైట్లలో అందుబాటులో ఉన్న వివరాలను పరిశీలించి, ఇంటి నంబర్, భూమి, విద్యుత్ కనెక్షన్ తదితర అంశాల ఆధారంగా అర్హతలను నిర్ధారించిన అనంతరం డ్రా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు చెబుతున్నారు. అయితే, అలా ఎంపికైనప్పటికీ తమకు ఇళ్లు అందకపోవడంతో బాధితులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. పారదర్శకంగా ఎంపికైన తమకు



ఇళ్లు ఎందుకు కేటాయించడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు.

మళ్లీ దరఖాస్తులు.. పాత లబ్ధిదారుల పరిస్థితి ఏమిటి?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓదెల గ్రామంలో నివసిస్తున్న అర్హులైన నిరుపేదలను గుర్తించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించేందుకు మళ్లీ దరఖాస్తులు స్వీకరించడం, అర్హతల పరిశీలన చేపట్టడం వంటి చర్యలపై చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో గతంలో డ్రా ద్వారా ఎంపికైన వారి పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే అర్హతల పరిశీలన పూర్తిచేసుకుని ఎంపికైన వారికి ప్రాధాన్యం ఇస్తారా? లేక మళ్లీ కొత్తగా దరఖాస్తులు స్వీకరించి మొదటి నుంచి లబ్ధిదారులను ఎంపిక చేస్తారా? అన్న విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

నిజమైన నిరుపేదలకు న్యాయం జరిగేనా?

ప్రభుత్వ గృహ పథకాల ప్రధాన ఉద్దేశం సొంత ఇల్లు లేని నిరుపేదలకు నివాసం కల్పించడం. అలాంటప్పుడు గతంలో అర్హులుగా గుర్తించిన కుటుంబాల వివరాలను మరోసారి పరిశీలించి, అర్హతలు కొనసాగుతున్న వారికి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. ఒకవేళ గతంలో ఎంపికైన వారిలో అనర్హులు ఉన్నట్లు తేలితే, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని నిజమైన అర్హులకు ఇళ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మరో రెండేళ్లు ఎదురుచూడాల్సిందేనా?

ప్రభుత్వాలు మారినప్పుడల్లా పథకాల అమలులో మార్పులు చోటుచేసుకుంటే తమలాంటి పేదల పరిస్థితి ఏమిటని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనైనా తమకు ఇళ్లు అందుతాయా? లేక మరో రెండేళ్లు గడిచిన తర్వాత వచ్చే ప్రభుత్వంపై ఆశలు పెట్టుకోవాల్సి వస్తుందా? అని ప్రశ్నిస్తున్నాయి.

ప్రభుత్వం, అధికారుల నుంచి స్పష్టత ఎప్పుడు?

గతంలో డ్రా ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించే విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రస్తుత విధానం ఏమిటి? గతంలో జారీ చేసిన మార్గదర్శకాలు లేదా ఉత్తర్వుల్లో ఏవైనా మార్పులు జరిగాయా? గతంలో ఎంపికైన వారి జాబితాను పరిగణనలోకి తీసుకుంటారా? కొత్తగా అర్హుల ఎంపిక చేపడితే పాత లబ్ధిదారులకు ఎలాంటి అవకాశం కల్పిస్తారు? అనే అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టమైన ప్రకటన చేయాల్సి ఉంది. ఇప్పటికైనా రాజకీయాలు, ఇతర ప్రభావాలకు తావు లేకుండా పారదర్శకమైన విధానంలో అర్హతలను నిర్ధారించి, నిజంగా ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని బాధితులు కోరుతున్నారు. తమకు ఇల్లు దక్కుతుందన్న ఆశతో ఎదురుచూస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం ఎలాంటి భరోసా ఇస్తుందో వేచి చూడాలి.

నాయకుల సమన్వయ లోపమా.. అధికారుల నిర్లక్ష్యమా

-దోమకొండలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి స్థలమే కరువు!

-పక్క గ్రామాలకు తరలిపోతున్న ప్రభుత్వ విద్యాసంస్థలు.. అభివృద్ధిపై మండల ప్రజల్లో ఆందోళన

దోమకొండ, (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంగా ఉన్న దోమకొండ అభివృద్ధి విషయంలో వెనుకబడుతోందా? ప్రజలకు అందుబాటులోకి రావాల్సిన ప్రభుత్వ విద్యా, వైద్య సదుపాయాలు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయా? ప్రభుత్వ సంస్థల నిర్మాణానికి అవసరమైన స్థలాల ఎంపికలో జాప్యం జరుగుతుండటానికి నాయకుల మధ్య సమన్వయ లోపమా.. అధికారుల నిర్లక్ష్యమా? అనే ప్రశ్నలు మండల ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. అభివృద్ధికి దోహదపడాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన తరుణంలో స్థలాల ఎంపిక విషయంలో జాప్యం జరుగుతోందన్న ఆవేదన వ్యక్తమవుతోంది.

పక్క గ్రామాలకు తరలిన విద్యాసంస్థలు

మండల కేంద్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలు అందుబాటులో ఉంటే మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. అయితే సీతారాంపల్లికి సంబంధించి రెసిడెన్షియల్ పాఠశాల బీబీపేటకు వెళ్లడం, కస్తూర్బా బాలికల పాఠశాల సీతారాంపల్లికి వెళ్లడం వంటి పరిణామాలు మండల కేంద్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల ఏర్పాటు, అభివృద్ధిపై చర్చకు దారితీస్తున్నాయి. గతంలో హాస్టళ్లు సైతం పక్క గ్రామాలకు, పక్క మండలాలకు తరలివెళ్లడంతో దోమకొండ మండల ప్రజలకు అందాల్సిన సదుపాయాల విషయంలో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

50 పడకల ఆసుపత్రికి స్థలం ఎక్కడ?

దోమకొండ మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదనకు సంబంధించి స్థల నిర్ణయంలో జాప్యం జరుగుతుండటం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే మండలంలోని అనేక గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. అత్యవసర వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గుతాయని ప్రజలు ఆశిస్తున్నారు. ఇలాంటి ప్రజోపయోగ ప్రాజెక్టు విషయంలో స్థల ఎంపిక ప్రక్రియ వేగవంతం కావాల్సి ఉండగా, నిర్ణయం కొలిక్కి రాకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

నాయకుల మధ్య సమన్వయ లోపమే కారణమా?

ప్రభుత్వ భవనాలు, ఆసుపత్రులు వంటి ప్రజోపయోగ నిర్మాణాలకు అనువైన స్థలాలను గుర్తించడం, సంబంధిత నిబంధనలకు అనుగుణంగా భూమిని సేకరించడం అధికారుల బాధ్యత. ఈ ప్రక్రియలో ప్రజాప్రతినిధుల సహకారం కూడా కీలకం. అయితే నాయకుల మధ్య సమన్వయం కొరవడితే స్థల ఎంపిక, తదుపరి పరిపాలనా ప్రక్రియలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. దోమకొండలోనూ ఇదే పరిస్థితి నెలకొందా? అన్న సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అధికారులు స్థల ఎంపికకు సంబంధించిన ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నప్పటికీ, ప్రజాప్రతినిధుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడం వల్లే జాప్యం జరుగుతోందని కొందరు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ అంశంపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

అభివృద్ధి కుంటుపడితే నష్టపోయేది ప్రజలే!

ప్రభుత్వ సంస్థల ఏర్పాటు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వైద్య సేవల విస్తరణతో మండల కేంద్రం అభివృద్ధి చెందడమే కాకుండా స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. కానీ కీలకమైన ప్రాజెక్టుల విషయంలో నిర్ణయాలు ఆలస్యమైతే దాని ప్రభావం మండల ప్రజలపై పడుతుంది. ముఖ్యంగా స్థానికంగా వ్యాపార అభివృద్ధి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో యువత ఉపాధి కోసం పట్టణాలు, నగరాల బాట పడుతున్నారని వ్యాపార వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వ సంస్థలు, వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తే స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఊతం లభిస్తుందని వారు భావిస్తున్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి

దోమకొండ మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన 50 పడకల ఆసుపత్రితో పాటు భవిష్యత్తులో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ సంస్థలకు అవసరమైన స్థలాలను ముందుగానే గుర్తించి, నిబంధనల ప్రకారం భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి, వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా ప్రజాప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ పథకాలు, సంస్థలు కేవలం ప్రతిపాదనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చినప్పుడే ప్రజలకు నిజమైన ప్రయోజనం చేకూరుతుంది. దోమకొండ మండల అభివృద్ధికి అవసరమైన స్థలాల గుర్తింపు, ఆసుపత్రి నిర్మాణంపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని జాప్యానికి తెరదించాలని ప్రజలు ఆశిస్తున్నారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు సమన్వయంతో ముందడుగు వేస్తారా? దోమకొండకు రావాల్సిన అభివృద్ధి పనులకు మోక్షం కలుగుతుందా? అన్నది వేచి చూడాల్సిందే.

పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

-పెద్దాపురంలో బీజేపీ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం



ఆత్మకూరు, అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో ఆదివారం ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎన్నికల కన్వీనర్ ఇర్సుల్ల సదానందం మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓటు వేసిన పట్టభద్రులు సైతం తిరిగి నమోదు చేసుకోవాలని, మండలంలోని అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు కావాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ కార్యకర్తలు చురుకుగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ గట్టు వేణుగౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మామునూరు శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, బత్తుల రాజశేఖర్, కందికొండ ప్రవీణ్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నేతలు

-దసరా శుభాకాంక్షలు తెలిపిన డివిజన్ అధ్యక్షులు




తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25:

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలిపి, ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్ కేటీఆర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నింపాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ కార్యక్రమాల కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తూ ప్రజాసేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

బాధిత కుటుంబానికి స్నేహితుల ఆర్థిక చేయూత

- పూర్వ విద్యార్థుల ఔదార్యం రూ.45,500 ఆర్థిక సాయం.



ఆత్మకూరు, అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):

ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు 1989--90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఉప్పుల లింగమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబం కష్టాల్లో ఉన్న విషయాన్ని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు స్పందించారు. ఆదివారం లింగమూర్తి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. తమ వంతు బాధ్యతగా రూ.45,500 ఆర్థిక సాయం అందజేశారు. స్నేహితుడి మృతి తమను కలచివేసిందని, ఈ కష్టకాలంలో ఆయన కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించామని పూర్వ విద్యార్థులు తెలిపారు. కుటుంబానికి అవసరమైన సమయంలో భవిష్యత్తులోనూ తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. కష్టాల్లో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడంతోపాటు ఆత్మీయతను పంచిన పూర్వ విద్యార్థుల సేవాభావాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో 1989--90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు లింగన్నపేటలో బ్రహ్మోత్సవాలకు హాజరుకానున్న కేటీఆర్

-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకట స్వామి గౌడ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 25





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలల్లో భాగంగా నేడు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు లింగన్నపేట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గరుడ సేవ కార్యక్రమంలో పాల్గొంటారని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు ఈ బ్రహ్మోత్సవాలలో మండలంలోని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో రోళ్లవాగు ప్రాజెక్టుకు మహర్దశ

-బీర్పూర్ మండల అభివృద్ధికి మరో చారిత్రాత్మక ముందడుగు

-43 ఎకరాల భూ కేటాయింపుతో తొలగిన కీలక అడ్డంకులు



బీరుపూర్, అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం రైతుల చిరకాల స్వప్నాన్ని సాకారం చేసే దిశగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కృషి అభినందనీయమని బీర్పూర్ మండల్ సర్పంచ్ ల ఫోరం కన్వీనర్ తుంగూరు గ్రామ సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యలు తీసుకునేలా మండల ముఖ్య నాయకులతో కలిసి కలెక్టర్ సత్యప్రసాద్ తో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీర్పూర్ ముఖ్య నాయకులతో భేటీ అయినా సంగతి తెలిసింది. బీర్పూర్ మండల రైతాంగానికి సాగు నీటి భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే చేస్తున్న ప్రత్యేక కృషి మరో ముందడుగుకు నిదర్శనమని అన్నారు. మండల ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన రోళ్లవాగు ప్రాజెక్టుకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించడంతో ప్రాజెక్టుకు అవసరమైన 43 ఎకరాల భూ కేటాయింపు ప్రక్రియ పూర్తయినట్లు మండల నాయకులు వెల్లడించారు. దీంతో ప్రాజెక్టుకు సంబంధించిన కీలక అడ్డంకులు తొలగే దిశగా పురోగతి సాధించిందని ప్రాజెక్టుకు పూర్తి స్థాయి అనుమతులు లభించి రైతులకు సాగునీటి ప్రయోజనాలు అందేలా ఎమ్మెల్యే చేస్తున్న ప్రయత్నాలు బీర్పూర్ మండల అభివృద్ధి పై కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో బాగంగా 10వ సారి రక్తదానం చేసిన లేగ్గేల రాజు



కామారెడ్డి, అక్టోబర్ 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల (సంస్మరణ వారోత్సవాల) సందర్భంగా కామారెడ్డిజిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సమాచార హక్కు చట్టం రాష్ట్ర కార్యదర్శి లేగ్గేల రాజు 10వ సారి రక్తదానం చేశారు. పదిసార్లు రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకున్న లేగ్గేల రాజును జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి సి.ఐ నరహరి లేగ్గేల రాజుకు ప్రశంసా పత్రాన్ని అందజేసి, ఆయన చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడటం ఎంతో అభినందనీయమని అన్నారు.

వనమంతా జనం..... వన దుర్గమ్మకు నీరాజనం

-వన దుర్గమ్మను దర్శించి తరించిన భక్తజనం..


-తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు

-మంజీరాలోపుణ్యస్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు

-వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం

పాపన్నపేట, అక్టోబర్ 25: (తెలంగాణ పత్రిక)





ఎటు చూసినా జనమే జనం.. అందరిలో భక్తి భావం.. ఆధ్యాత్మిక వాతావరణం ఆలయం చుట్టూ పచ్చని చెట్లు గల గల పారే గంగమ్మ పరవళ్ళు.. ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామనిపించే వాతావరణం.. ఇది ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్న పేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం ఆదివారం వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయల భక్తులతో జనసంద్రమైంది. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యాం, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి భక్తులు బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల మధ్య బోనాలు, ఓడిబియ్యం సమర్పించారు మరికొందరు భక్తులు తలానీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సైకిల్ ర్యాలీ







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 25

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు, టీజీఎస్పీ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కొత్తగూడెం రైల్వే స్టేషన్ సమీపం నుంచి పాత డిపో, పోస్ట్ ఆఫీస్ సర్కిల్ మీదుగా కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారి సేవలను ప్రజలకు తెలియజేయడం, పోలీసుల సేవలు మరియు త్యాగాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. దేశం, సమాజం, ప్రజల రక్షణ కోసం అమరవీరులు చేసిన త్యాగాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, టీజీఎస్పీ అసిస్టెంట్ కమాండెంట్లు రామకృష్ణారెడ్డి, రంజిత్ కుమార్, సీఐలు వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి, జితేందర్, ఆర్ఐలు సుధాకర్, కృష్ణారావు, జి.వి. రామారావు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


వల్మిడిలో భూ వివాదం.. గీత కార్మికుల ఉపాధికి గండం

-40 మంది గీత కార్మికులకు ఉపాధి ఇబ్బందులు

-రూ.1 లక్ష వరకు నష్టం జరిగిందని ఆవేదన

-ఈత చెట్లు ఎక్కకుండా అడ్డుకుంటూ, కర్రలతో బెదిరిస్తున్నారని ఆరోపణలు..!!

పాలకుర్తి,అక్టోబర్ 25(తెలంగాణ పత్రిక):



జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలో నెలకొన్న భూ వివాదం గీత కార్మికుల జీవనోపాధిపై ప్రభావం చూపుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వ్యక్తికి, మరో వర్గానికి మధ్య తలెత్తిన భూ సమస్యను మొత్తం గౌడ కుల సంఘానికి ఆపాదిస్తూ, తమ సంప్రదాయ వృత్తికి ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ పరిణామంతో సుమారు 40 మంది గీత కార్మికులు ఉపాధికిదూరమవుతున్నారని, ఒక్క రోజుకే దాదాపు రూ.1 లక్ష వరకు నష్టం వాటిల్లిందని వారు పేర్కొంటున్నారు.

భూ వివాదంతో ఉపాధికి ఆటంకం

గ్రామంలో హరిజనులు (గౌ) సామాజిక వర్గానికి సంబంధించిన భూమిని గౌడ సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి మరో వ్యక్తికి అక్రమంగా భూమార్పిడి చేశారనే ఆరోపణలతో వివాదం తలెత్తినట్లు స్థాని కంగా తెలుస్తోంది. అయితే, ఈ వివాదంతో సంబ ంధం లేని ఇతర గౌడ సామాజిక వర్గానికి చెందిన గీత కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం ఎంత వరకు సమంజసమని బాధితులు ప్రశ్నిస్తున్నారు. వ్యక్తి గత భూ సమస్యను సంబంధిత వ్యక్తుల మధ్యనే చట్ట పరంగా పరిష్కరించుకోవాలని, దాని ప్రభావం ఇతర కార్మికులపై పడకుండా చూడాలని కోరుతున్నారు.

ఈత చెట్లు ఎక్కకుండా అడ్డంకులు.

భూ వివాదం పరిష్కారమయ్యే వరకు తమ భూమిలో ఉన్న తాటి, ఈత చెట్లు ఎక్కకూడదంటూ కొందరు అడ్డుకుంటున్నారని గీత కార్మికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, చెట్లు ఎక్కేందుకు ప్రయత్నిస్తే కర్రల తో బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగా తమ సంప్రదాయ వృత్తిని కొనసాగించలేక పోతున్నామని చెబుతున్నారు. సుమారు 40 మంది కార్మికుల కుటుంబాల జీవనోపాధి ఇబ్బందుల్లో పడిందని, దాదాపు ఒక్క రోజుకే రూ.1 లక్ష మేర ఆర్థిక నష్టం జరిగినట్లు పేర్కొంటున్నారు.

వ్యక్తిగత సమస్యను కుల వివాదంగా మార్చొద్దు

ఒక వ్యక్తికి సంబంధించిన భూ వివాదాన్ని మొత్తం కుల సంఘానికి ఆపాదించి, సంబంధం లేని కార్మికుల ఉపాధిని అడ్డుకోవడం సరికాదని బాధితులు అభిప్రాయపడుతున్నారు. భూమికి సంబంధించి అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ అధికారులు, పోలీసుల సమక్షంలో చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని సూచిస్తున్నారు. వ్యక్తిగత వివాదాల కారణంగా ఇతర కుటుంబాల జీవనోపాధి దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత వర్గాలపై ఉందని పేర్కొంటున్నారు.

అధికారుల జోక్యానికి గీత కార్మికుల విజ్ఞప్తి

వల్మిడిలో నెలకొన్న భూ వివాదంపై సంబంధిత రెవెన్యూ, పోలీసు అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను గుర్తించాలని గీత కార్మికులు కోరుతున్నారు. ఇరువర్గాలతో చర్చించి సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలని, తమకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సంప్రదాయ వృత్తిని కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ వివాదంపై అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధిత గీత కార్మికులు కోరుతున్నారు.

ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడుకోవాలి

-సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మండ్లు

పోతంగల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 25.



ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని పోతంగల్ గ్రామ సర్పంచ్ కల్లూరు సంధ్య బజరంగ్ గ్రామ ప్రజలకు సూచించారు. నీటి వృథాను అరికట్టేందుకు గ్రామంలోని ప్రతి ఇంటి నల్లా ట్యాప్‌లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, నీటి కొరతను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఇంటి నల్లా ట్యాప్‌లకు తప్పనిసరిగా క్యాప్‌లు ఏర్పాటు చేసుకోవాలని, ట్యాప్‌ల నుంచి నీరు వృథాగా కారకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే నీటిని పొదుపుగా వినియోగించే అలవాటును ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. నీటి సంరక్షణలో గ్రామ ప్రజలందరూ భాగస్వాములై, అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్లూరు సంధ్య బజరంగ్, ఉపసర్పంచ్ గులాం నబీ, పంచ్ రెడ్డి అనిల్, పుల్కంటి సాయిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 25

ఆదివాసి సంక్షేమ పరిషత్తు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు క్రాస్ రోడ్డు కొమరం భీమ్ విగ్రహం నందు నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం రాష్ట్ర కార్యదర్శి పాయం రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధులుగా జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వరరావు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పాలన పూర్తిస్తాయిలో సన్నగిల్లింది దశ ల వారీగా ఎన్ని ఉద్యమాలు చేసిన ఏ పాలకులు కుడా మన ఉద్యమాలను దృష్టిలో పెట్టిన పాపన లేదు. 1/70. చట్టం అమలు చేయడంలో పాలకులకు ఎందుకు ఇంత నిర్లక్ష్యం అమలు కాకపోవడం కారణంగా ఏజెన్సీకి మైదాన ప్రాంతానికి తేడా లేకుండా పోతుంది ఇతర రాష్ట్రాలనుండి విచ్చలవిడిగా వలసలు



వచ్చి ఆదివాసీలా భూములు ఉద్యోగాలు వ్యాపారాలు దోషుకుంటున్నారు అని ఎన్ని ఉద్యమాలు చేయాలి. ఆదివాసీ ల ఓపికను పరీక్షిస్తే రాబోవు ఉద్యమాన్ని ఆపలేరు అని ఆదివాసీ యువత మేధావులు మహిళలు అంత కుడా పాలకులను అడిగే రోజులు వస్తున్నాయి. పాలకులా...? ఉద్యమకారులో తెల్సు కుందాం అని హెచరించారు. తదనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీగా ఎన్నిక కాబడిన అధ్యక్ష కార్యదర్శులు వి సి దొర. అధ్యక్షులు. బట్టు కనకరాజు. సొలం రామారావు. ఉమ్మల దుర్గా రెడ్డి. కంగళ అభిరామ్, ఈసాల రవి దొర, కొమరం బుచ్చి మల్లు, కల్తీ రాధా, సోయం బాలు, ఏడుల్లా రమేష్. కొమరం సమ్మయ్య లను ఉద్దేశించి భవిష్యత్ ఆదివాసీ సమాజానికి జవాన్ లెక్క పనిచేయాలి. అని అభినం దించారు. ఈ కార్యక్రమం లొ రాష్ట్ర కార్యదర్శి ఈక నాగేశ్వరరావు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన భాస్కర్, కోర్స వీరబాబు, సర్పంచ్ పడిగా రాంబాబు, సర్పంచ్ గోగ్గేలా వినోద్. గోగ్గేలా సుధాకర్,పడిగా నాగేశ్వరరావు, బట్టు నరేష్. ఊకం గోపాల్,మల్కాం నాగేష్ . తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి పట్ల అభిమానం చాటుకున్న మొగుళ్లపల్లి యువకుడు





– చేతిపై సీఎం ఫోటోతో పచ్చబొట్టు

తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పట్ల తనకున్న అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నాడు మొగుళ్లపల్లి మండలానికి చెందిన యువకుడు చాట్ల రాజు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటే ఎంతో అభిమానం ఉన్న చాట్ల రాజు, తన చేతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను పచ్చబొట్టుగా వేయించుకున్నాడు. సీఎం పట్ల తనకున్న ప్రేమ, అభిమానానికి గుర్తుగా ఈ పచ్చబొట్టును ఎంచుకున్నాడు. తాజాగా కొండారెడ్డిపల్లిలో జరిగిన దసరా వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చాట్ల రాజు కలిశాడు. ఈ సందర్భంగా తన చేతిపై ఉన్న సీఎం ఫోటో పచ్చబొట్టును సీఎంకు చూపించాడు. దీనిని చూసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశ్చర్యపోయి, సంతోషం వ్యక్తం చేశారు. చాట్ల రాజును ఆప్యాయంగా పలకరించి, కరచాలనం చేసి అభినందించారు. సీఎంపై ఉన్న అభిమానంతోనే పచ్చబొట్టు వేయించుకున్నానని, సీఎంను కలవడం, తన పచ్చబొట్టును సీఎంకు చూపించడం చాలా సంతోషంగా ఉందని చాట్ల రాజు తెలిపాడు. ఈ సందర్భంగా అక్కడున్న ప్రజలు, నాయకులు చాట్ల రాజు అభిమానాన్ని చూసి ప్రశంసించారు. సీఎం పట్ల ఓ సామాన్య యువకుడికి ఉన్న అభిమానానికి ఈ ఘటన నిదర్శనంగా నిలిచింది. మొగుళ్ళపల్లి వ్యక్తి ఒక ముఖ్యమంత్రి ని కలవడం పై చాట్ల రాజు స్నేహితులు తిప్పారపు సురేందర్, శ్రీనివాస్ సంతోష వ్యక్తం చేసారు.

సారగట్ల మైసమ్మ దేవాలయ చైర్మన్‌గా గోలి శ్రీనివాస్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

–జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు

–దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా: చైర్మన్

తెలంగాణ పత్రిక చారకొండ, అక్టోబర్ 25:

గోకారం గ్రామంలోని శ్రీ సారగట్ల మైసమ్మ దేవాలయ చైర్మన్‌గా గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గోకారం గ్రామ సర్పంచ్ పంజుగుల పరుశరాములు నూతన చైర్మన్‌కు బాధ్యతలు అప్పగించి, పూలమాలతో సత్కరించారు. అనంతరం దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే సారగట్ల



మైసమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ అందరి సహకారంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలు, భక్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోకారం మాజీ ఎంపీటీసీ సభ్యుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, దేవాలయ వ్యవస్థాపకులు ముదిగొండ ఈదమయ్య, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు దశరథం, కేశినేని అశ్విని రామకృష్ణ, రషీద్, వెంకటయ్య, రవి, గజ్జె శ్రీనివాస్, దామర్ల లక్ష్మయ్య, మహేశ్, సిద్ధు, విక్రమ్, జనార్దన్, శ్రీనివాస్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్నే కాదు.. దేశాన్ని ఏలే అద్భుత శక్తివంతమైన నాయకుడు కేటీఆర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

అపార మేధస్సు.. అంతర్జాతీయ విజన్.. సాటిలేని రాజకీయ పరిపక్వత. ఒక నాయకుడి విజన్ ఎంత విస్తృతమైనదైతే, ఆయన ప్రభావితం చేసే ప్రాంతం కూడా అంత పెద్దది అవుతుంది. కేటీఆర్‌లో ఉన్న అచంచలమైన విశ్వాసం, విషయ పరిజ్ఞానం, సమయోచిత స్పందన, భాషా పటిమ, ప్రజల హృదయాలను గెలుచుకునే మనస్తత్వం ఆయనను భారతదేశ రాజకీయాలలో అత్యున్నత శిఖరాలకు చేర్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. తెలంగాణ అభివృద్ధిని పరుగులు తీర్పించిన అనుభవం, ఆధునిక ఆలోచనలు, జాతీయ-అంతర్జాతీయ వ్యవహారాలపై ఉన్న పట్టుతో కేటీఆర్ రాష్ట్రాన్నే కాదు.. రేపటి రోజున భరతమాత పురోగతిలో, జాతీయ నాయకత్వంలో అత్యంత కీలకమైన, శక్తివంతమైన భూమికను పోషించి దేశాన్ని ఏలగల సమర్థ నాయకుడిగా చరిత్రలో నిలిచిపోతారనడంలో ఎలాంటి సందేహం లేదు..! ప్రజాస్వామ్య రాజకీయ రంగాన యుగానికొక్కడుగా ఉద్భవించే నాయకులు కొందరే ఉంటారు. కేవలం ఒక ప్రాంతానికో, ఒక రాష్ట్రానికో పరిమితం కాకుండా ముందస్తు దార్శనికత, ఆకాశమే మేరగా సాగే ప్రణాళికలు, అసాధ్యాలను సుసాధ్యం చేసే పరిపాలనా చతురతతో దేశ రాజకీయ వినీలాకాశంలో వెలిగిపోయే అరుదైన గుణాలు కేటీఆర్ సొంతం. కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అంటే కేవలం ఒక పేరు మాత్రమే కాదు.. అపార మేధస్సుకు, నవయుగ రాజకీయ నైపుణ్యానికి, ప్రగతిశీల ఆలోచనలకు నిలువెత్తు



రూపాంతరం. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో సరికొత్త ఎత్తులకు చేర్చడమే కాకుండా, భవిష్యత్తులో భారత సమగ్ర అభివృద్ధికి దిశా నిర్దేశం చేసి, దేశాన్ని ఏలగల అమోఘమైన నాయకత్వ శక్తి ఆయనలో ఉందని రాజనీతిజ్ఞులు, రాజకీయ విశ్లేషకులు ముక్తకంఠంతో కొనియాడటం జరుగుతోంది. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను ప్రతిబింబించే అపార మేధావి ఉన్నత విద్యాభ్యాసంలో బయోటెక్నాలజీ, మార్కెటింగ్, ఈ-కామర్స్ రంగాలలో ఉన్నత పట్టాలు సాధించి, విదేశీ కార్పొరేట్ దిగ్గజ సంస్థలలో అనుభవం గడించిన కేటీఆర్.. ఆ పరిజ్ఞానాన్ని ప్రజా సేవకు అనుసంధానించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (దావోస్) వంటి అంతర్జాతీయ వేదికలపై తెలంగాణ తరఫున, భారతదేశం తరఫున మాట్లాడినప్పుడు ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలందరూ కేటీఆర్ వక్తృత్వానికి, విషయ పరిజ్ఞానానికి జోహార్లు అర్పించారు. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఆపిల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలను హైదరాబాద్‌కు రప్పించి, వేలాది మంది భారతీయులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కేటీఆర్ అమోఘమైన విజన్‌కే దక్కుతుంది.

సాంకేతిక విప్లవ పితామహుడు -- యువతకు ఆదర్శమూర్తి

కేటీఆర్ ఆలోచనలు నిరంతరం భవిష్యత్తు వైపే సాగుతాయి. ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇన్నోవేషన్ సెంటర్ 'టీ-హబ్', మహిళా పారిశ్రామికవేత్తల సాధికారత కోసం 'వీ-హబ్', యువతలో నైపుణ్యాలను పెంచే 'టాస్క్' లాంటి విప్లవాత్మక ప్రాజెక్టులను సృష్టించి దేశానికే నమూనాగా నిలిపారు. పారిశ్రామిక అనుమతుల కోసం ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పారదర్శకమైన 'టీఎస్-ఐపాస్' విధానాన్ని తీసుకొచ్చి సరికొత్త చరిత్ర సృష్టించారు. కేటీఆర్ వేసిన ముద్ర కేవలం రాష్ట్ర పరిధులకే పరిమితం కాక, జాతీయ స్థాయి పాలనా సంస్కరణలకు సైతం రోల్ మోడల్‌గా నిలిచింది.

సిరిసిల్ల నుంచి జాతీయ రాజకీయాల దాకా.. చెక్కుచెదరని ప్రజాదరణ!

అత్యంత క్లిష్టమైన సిరిసిల్ల నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా, ఆసియాలోనే ప్రసిద్ధి గాంచిన టెక్స్‌టైల్ హబ్‌గా తీర్చిదిద్దిన శ్రమ కేటీఆర్‌లోని నిబద్ధతకు నిదర్శనం. నేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడం నుంచి మొదలై, క్షేత్రస్థాయి ప్రజల ప్రతి కష్టాన్ని తన కష్టంగా భావించే గుణం ఆయనను ప్రజా గుండెల్లో కొలువుదీర్చేలా చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి వర్గం ప్రజలతోనూ పేగుబంధం పెంచుకున్న కేటీఆర్, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యల నివారణే ధ్యేయంగా రాజీలేని పోరాటం చేస్తూ 'అప్రతిహత రాజకీయ యోధుడు'గా నిలుస్తున్నారు.

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ తోర్రూరు డివిజన్ అధ్యక్షుడిగా పానుగోత్ బాలాజీ



పెద్దవంగర అక్టోబర్ 25: తెలంగాణ పత్రిక



తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (TSJU--NUJ(I)) తోర్రూరు డివిజన్ అధ్యక్షుడిగా పానుగోత్ బాలాజీ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా యూనియన్ నాయకులు, జర్నలిస్టులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం బాలాజీ కృషి చేయాలని ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన యూనియన్ నాయకులకు పానుగోత్ బాలాజీ కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతను బలోపేతం చేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

నేడు కేసి గుప్తా వర్ధంతి

–సందర్భంగా వృద్ధుల కు సన్మానం చేసిన వాసవి క్లబ్ బిబిపేట

కామారెడ్డి ,అక్టోబర్ 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



వాసవి క్లబ్ వ్యవస్థాపకుడు శ్రీ కల్వకుంట్ల చంద్రసేన్ గుప్త వర్ధంతి సందర్భంగా ఆదివారం కామారెడ్డి జిల్లాబీబీపేట వాసవి క్లబ్ లో 65 సంవత్సరాలు దాటిన వాసవి క్లబ్ సభ్యులకు (వయోవృద్ధులు) ఘనంగా సన్మానించడం జరిగింది, గవర్నర్ నరాల శ్రీనివాస్ అధికార పర్యటన సందర్భంగా పేదలకు రేషన్ బియ్యం , నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. చెట్టు నాటడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వైస్ గవర్నర్ బాశెట్టి నాగేశ్వర్, జోన్ చైర్మన్ తొడుపునూరి నాగభూషణం, వేములవాడ పట్టణ అధ్యక్షుడు వేణు మరియు వేములవాడ వాసవి క్లబ్ డివైన్ అధ్యక్షులు సత్యనారాయణ, క్లబ్ అధ్యక్షుడు మురికి శ్రీనివాస్, కార్యదర్శి రేడిశెట్టి శ్రీనివాస్, కోశాధికారి జెర్రీ గల శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి. జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 25



అక్టోబర్ 26 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజా వాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంట లకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని ఆయన సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ కార్యాలయం భద్రాచలం మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతు ందని ఆయన అన్నారు. కావున ప్రజలు ఈ సదావకాశాన్ని వినియో గించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

గాయపడిన గీతా కార్మికుడు రవి గౌడ్‌ను పరామర్శించిన సర్వాయి పాపన్న మోకు దెబ్బ సభ్యులు

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 25



వదల మండలం: మండలంలోని నాంసానిపల్లి గ్రామానికి చెందిన గీతా కార్మికుడు మల్యాల రవి గౌడ్ ఇటీవల తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాద వశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న సర్వాయి పాపన్న మోకు దెబ్బ సభ్యులు రవి గౌడ్‌ను ఆదివారం పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గీతా కార్మికులు వృత్తి నిర్వహణలో అనేక ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని, ప్రమాదవశాత్తు గాయపడిన కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. రవి గౌడ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ప్రభుత్వం నుండి వచ్చే ఎక్స్‌రేసియా నిధులు తొందరగా అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జాగిరి అంజి గౌడ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రాహుల రాజు గౌడ్. కాల్వ శ్రీరాంపూర్ మండలం నాయకులు పందెం వెంకటేశ్వర్లు గౌడ్ ఓదెల మండల వార్డు మెంబర్ ఫోరం అధ్యక్షులు జాగిరి కిషోర్ గౌడ్ మండల గౌడ సంఘం నాయకులు జాగిరి వెంకటేష్ గౌడ్ నాన్సన్పల్లి మాజీ సర్పంచ్ పోతుగంటి రాజు గౌడ్ స్థానిక గౌడ సంఘం అధ్యక్షులు వీరగోని ఎల్లయ్య గౌడ్ ఉపాధ్యక్షులు వీరగోని పెద్ద రవి గౌడ్ డైరెక్టర్లు వీరగోని శివప్రసాద్ గోపగోని లక్ష్మయ్య గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

12
సోమవారం
అక్టోబర్ 26 2026
కరీంనగర్

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినె

GENERAL NEWS


నూలుపోగుల యజ్ఞంలో పద్మ బ్రాహ్మణులు.. సమగ్ర సాంస్కృతిక వైభవ సమాజం



-చేనేత కళను శిల్పకళగా మలచి దేశ కీర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మేధావులు పద్మశాలీలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి విశ్లేషణాత్మకమైన స్పెషల్ స్టోరీ

భారతీయ సంస్కృతి సంప్రదాయాలు కళలు వృత్తి నైపుణ్యాల దివ్య చరిత్రలో పద్మశాలి సమాజానికి అత్యంత విశిష్టమైన ఉన్నతమైన స్థానం ఉంది. తరతరాలుగా చేనేత వృత్తిని ప్రధాన జీవనాధారంగా చేసుకుని తమ అపారమైన హస్తకళా నైపుణ్యంతో సృజనాత్మక ఆలోచనలతో నిరంతర శ్రమకోర్చే తత్వంతో మానవ సమాజానికి విశేష సేవలందిస్తున్న పద్మశాలీలు భారతీయ వస్త్ర సంస్కృతికి గర్వకారణంగా నిలిచారు. నూలుపోగులను నయన మనోహరమైన అద్భుత వస్త్రాలుగా మార్చే వారి హస్తాల్లో కేవలం వృత్తి నైపుణ్యమే కాకుండా తరతరాల అనుభవం అపారమైన ఓర్పు గణన సామర్థ్యం కళాత్మక దృష్టి సాంకేతిక మేధస్సు నిక్షిప్తమై ఉన్నాయి. మానవ నాగరికత వికాసంలో వస్త్రధారణ అనేది అత్యంత కీలకమైన ఘట్టం. ఆ వస్త్ర నిర్మాణ విద్యను దివ్యమైన శిల్పకళగా మలచి సమాజానికి అందించిన ఘనత పద్మశాలి నేతన్నలకు సొంతం. పద్మశాలి సమాజానికి ప్రాచీన కాలం నుండి అద్భుతమైన సంస్కృతి వంశపారంపర్యంగా వస్తున్న ఆధ్యాత్మిక సాంస్కృతిక గుర్తింపు ఉంది. మన సనాతన సంప్రదాయాలలో పద్మశాలీలను పద్మ బ్రాహ్మణులు అని అత్యంత గౌరవంగా సంబోధిస్తారు. పద్మ బ్రాహ్మణులుగా ప్రాచీన వాఙ్మయంలో సుప్రసిద్ధులైన ఈ సమాజం తమ పవిత్రమైన వృత్తిని ఒక యజ్ఞంలా భావించి సమాజానికి అవసరమైన వస్త్రాలను నేసి అందిస్తూ వస్తోంది. మార్కండేయ మహర్షి దివ్య వారసత్వంలో రూపుదిద్దుకున్న ఈ సమాజం పద్మ బ్రాహ్మణ సంప్రదాయాలను నిలబెడుతూ తమ విశిష్టమైన ఆచార వ్యవహారాలతో సాంస్కృతిక వైభవంతో ప్రత్యేక గుర్తింపును పొందింది. విశ్వమానవ కళ్యాణం కోసం నిశ్శబ్దంగా శ్రమిస్తూ, తమ సర్వస్వాన్ని సమాజ సంక్షేమానికి ధారపోసే మహోన్నత మనస్తత్వం వీరిది. ఎవరి మనస్సునూ నొప్పించక తమ పనినే దైవంగా భావిస్తూ నిశ్శబ్దంగా సమాజానికి వస్త్ర దానం చేసే పద్మశాలీయుల శాంత స్వభావం సౌమ్యత భారతీయ నైతిక మూల్యాలకు నిలువెత్తు నిదర్శనం. నిరంతరం శ్రమిస్తూ నలుగురికీ త్యాగనిరతితో సేవ చేయడం తప్ప ఎన్నడూ ఎవరికీ హాని తలపెట్టని నైజం వీరి సొంతం. ఒక పరిపూర్ణమైన వస్త్రం మగ్గంపై రూపుదిద్దుకోవడం వెనుక ఎన్నో ఆలోచనలు గణిత శాస్త్ర లెక్కలు రంగుల సమన్వయం కొలతల ఖచ్చితత్వం అద్భుతమైన చేతివృత్తి నైపుణ్యం దాగి ఉంటాయి. సరిగ్గా నూలును సిద్ధం చేయడం నుంచి నేత నేయడం వరకు ప్రతి దశలోనూ నిరంతర అప్రమత్తత ఏకాగ్రత సహనం అత్యంత అవసరం. ప్రపంచ చరిత్రలోనే ఏ కంప్యూటర్, ఏ ఆధునిక యంత్రం చేయలేని సంక్లిష్టమైన డిజైన్లను సైతం కేవలం తమ మెదడులోనే ఊహించుకుని, మగ్గం పోగులపై ప్రతిబింబించేలా చేసే పద్మశాలీయుల మేధోసంపత్తి అమోఘం, అనితరసాధ్యం. చీరలపై వర్ణనాతీతమైన అందమైన డిజైన్లు రూపొందించడం రంగులను అద్భుతంగా సమన్వయం చేయడం క్లిష్టమైన అల్లికలను సునాయాసంగా సృష్టించడం సాధారణమైన పని కాదు. ఇవన్నీ పద్మశాలి నేతన్నలలో తరతరాలుగా జీన్స్ రక్తంలోనే ప్రవహిస్తూ అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానానికి సృజనాత్మకతకు అక్షరాలా నిదర్శనాలు. కేవలం పుస్తకాల్లోని విద్య మాత్రమే మేధస్సుకు కొలమానం కాదని అనుభవం నుంచి నేర్చుకోవడం సమస్యలకు సరికొత్త పరిష్కారాలు కనుగొనడం నూతన ఆలోచనలను ఆచరణలో పెట్టడం కూడా గొప్ప మేధస్సులో భాగమని పద్మశాలి కళాకారులు నిరూపించారు. భారతీయ చేనేత కళకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ప్రత్యేక గుర్తింపు ఉందంటే దానికి కారణం మన నేతన్నల అద్భుతమైన కృషి. సంప్రదాయ చీరలు చేతితో నేసిన వస్త్రాలు ఆకర్షణీయమైన పోచంపల్లి గద్వాల నారాయణపేట సిరిసిల్ల వంటి ప్రాచీన అల్లికలు మన దేశ కళా వైభవాన్ని ప్రపంచ పటంలో సమున్నతంగా నిలబెట్టాయి. అగ్గిపెట్టెలో పట్టేంత నైపుణ్యంతో రూపుదిద్దుకునే అద్భుత చీరల నుండి, రాజులు మహారాజులు సైతం పరవశించి మెచ్చుకున్న రాజసం ఉట్టిపడే వస్త్రాల వరకు పద్మశాలీల చేతిస్పర్శ తగిలితే ప్రతీ నూలుపోగు ఒక అమూల్యమైన రత్నంలా భాసిల్లుతుంది. మగ్గంపై నూలుపోగులను కదిలిస్తూ వస్త్రాన్ని సృష్టించే నేతన్న చేతులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలవడమే కాక భారతీయ సంస్కృతికి అనితరసాధ్యమైన సేవ చేస్తున్నాయి. ఒక చేనేత చీర తయారీ వెనుక ఎన్నో గంటల కఠిన శ్రమ కుటుంబ సభ్యుల ప్రత్యక్ష భాగస్వామ్యం తరతరాలుగా సంక్రమించిన కళా నైపుణ్యం నిండి ఉంటాయి. అందుకే చేనేత వస్త్రం ఒక సాధారణ ఉత్పత్తి ఎంతమాత్రం కాదు అది ఒక కళాకారుడి ప్రతిభకు ప్రత్యక్ష రూపం మన సంస్కృతికి సజీవ సాక్ష్యం. కాలక్రమేణా పద్మశాలి సమాజంలో అనేక సానుకూల మార్పులు చోటుచేసుకున్నాయి. తమ సంప్రదాయ చేనేత వృత్తితో పాటు విద్య ఉద్యోగాలు వ్యాపారాలు ఆధునిక పరిశ్రమలు సాంకేతిక రంగాలు రాజకీయం సామాజిక సేవ వంటి విభిన్న రంగాల్లో పద్మశాలీలు తమదైన ముద్ర వేస్తూ ముందంజలో సాగుతున్నారు. తమ సృజనాత్మక మేధస్సుతో ప్రపంచ స్థాయి ఐటీ దిగ్గజాలుగా, పరిపాలనా మేధావులుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతూ పద్మశాలి వంశ కీర్తి పతాకాన్ని విశ్వవేదికపై సమున్నతంగా ఎగురవేస్తున్నారు. తమ సంతానానికి మెరుగైన ఉన్నత విద్య అందించాలనే గొప్ప ఆకాంక్షతో కుటుంబాలు శ్రమిస్తున్నాయి. నేటి పద్మశాలి యువత ప్రపంచస్థాయి కొత్త అవకాశాలను అందిపుచ్చుకుంటూ నవ సమాజ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతోంది. కుల సంఘాల నిర్మాణం విద్యార్థులకు నిరంతర ప్రోత్సాహం పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత సామాజిక ఐక్యత కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో పరస్పర సహకార భావనను పెంపొందిస్తున్నాయి. ఈ గొప్ప వారసత్వానికి ప్రాణమైన చేనేత రంగుల ప్రపంచం నేడు అనేక ఆర్థిక రవాణా మార్కెటింగ్ సవాళ్లను ఎదుర్కొంటోంది. ముడిసరుకుల విపరీతమైన ధరలు పెరగడం ఉత్పత్తి వ్యయాలు పెరగడం ఆధునిక మిల్లుల పోటీ మధ్యవర్తుల ప్రభావం తగిన గిట్టుబాటు ధరలు లభించకపోవడం వంటి తీవ్ర సమస్యలు అనేక చేనేత కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు సహకార సంఘాలు బ్యాంకులు నేతన్నలకు పూర్తిస్థాయిలో అండగా నిలవాల్సిన అవసరం ఉంది. చేనేత ఉత్పత్తులకు డిజిటల్ మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం ఆధునిక డిజైన్లపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం యువతకు సాంకేతిక పరిజ్ఞానం అందించడం గిట్టుబాటు ధరలు నేరుగా లభించేలా చర్యలు తీసుకోవడం అత్యంత ఆవశ్యకం. పద్మశాలి సమాజ ప్రగతికి సంపూర్ణ ఐక్యత ఉన్నత విద్య ఆర్థిక స్వావలంబన యువతకు తగిన అవకాశాలు ఎంతో అవసరం. సమాజంలోని పెద్దలు తమ అనుభవాన్ని యువతకు అందించాలి యువత ఆధునిక పరిజ్ఞానాన్ని తమ సంప్రదాయ నైపుణ్యాలతో మేళవించి సరికొత్త ఉద్యమంగా మలచాలి. మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి. తరతరాలుగా నూలుపోగులతో అందాలను అల్లిన పద్మశాలి నేతన్నలు ఇకపై విద్య సాంకేతికత వ్యాపార రంగాలు రాజకీయాల్లోనూ మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షిద్దాం. నేతన్న చేతిలోని మగ్గం ఒక ఉపాధి సాధనం మాత్రమే కాదు అది సృజనాత్మకతకు ప్రతీక సంప్రదాయానికి వారధి రేపటి తరాలకు అందించాల్సిన అమూల్యమైన ప్రాచీన సంస్కృతి. భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలిచే పద్మశాలీయుల అసాధారణ మేధస్సు, వారి శ్రమశక్తి భారత జాతికి ఎల్లవేళలా ఆదర్శప్రాయం.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143